ong-5_ong-5.qxd 1/11/2026 10:59 PM Page 1



## తెల్లదొరల గుండెల్లో నిదురించిన రేనాటి వీరుడు వడ్డె ఓబన్న

**ఒంగోలు, ప్రభాతవార్త**




తెల్లదొరల గుండెల్లో నిదురించిన రేనాటి వీరుడు వడ్డె ఓబన్న అని జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాల కృష్ణ కొనియాడారు. ఓబన్న 219వ జయంతి వేడుకలు ఆదివారం ప్రకాశం భవనంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి ఎస్.నిర్మల జ్యోతి ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఓబన్న చిత్రపటానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటీషన వారి నిరంకుశ పాలనను, వారి అరాచక పన్నుల విధానాన్ని గడ్డపై ఎదిరించిన తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడు, రేనాటి సూర్యుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సైనాధ్యక్షుడు వడ్డె ఓబన్న అని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ బి.చిన్న ఓబులేసు, ఆర్డీవో లక్ష్మి ప్రసన్న, బీసీ కార్పొరేషన్ ఈడీ వెంకటేశ్వరావు, వడ్డెర సంఘం నాయకులు రాయపాటి అరుణ, చల్లా శ్రీను, చల్లా నాగేశ్వరమ్మ, పల్లపు హనుమంతరావు, పల్లపు రాఘవరావు, టి.శివ ప్రసాద్, టి.ఆంజనేయులు, పలువురు పాల్గొన్నారు.

## వృత్తిదారుల అవగాహన కోసం సైకిల్ యాత్ర

**చీమకుర్తి, జనవరి 11, ప్రభాతవార్త**




పంచ వృత్తిదారుల అవగాహన కోసం సైకిల్ యాత్ర చేపట్టినట్టుఆంధ్రప్రదేశ్ పంచవృత్తు దారుల సంఘం సమన్వయకర్త నాయుడు ప్రతాప్ రెడ్డి అన్నారు. కమ్మరం, వడ్రంగం, కంచరి, శిల్పి, స్వర్ణ కార ఈ వృత్తులు పంచవృత్తులు. ఈ వృత్తులలో విశ్వకర్మ వారసులు విశ్వబ్రాహ్మణులు ఇతర బిసి, యస్ సి, యష్టి, మైనారిటీ,ఓసి వృత్తి దారులు మనుగడ సాగిస్తున్నారని వారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడి నిర్ణయాల తో నిర్వహించే పాలనతో వృత్తి దారులకు ఫలాలు అందించాలనే నినాదంతో ఆంధ్రా ప్రదేశ్ పంచవృత్తు దారుల సంఘం సమన్వయకర్త నాయుడు ప్రతాప్ రెడ్డి వడ్రంగి వృత్తి దారుడు వేటపాలెం నుండి శనివారం బయలుదేరి అద్దంకి దర్శి పొదిలి మీదుగా చీమకుర్తి కి ఆదివారం చేరుకున్నారు. సన్నమూరి వీరబ్రహ్మం షాప్ లో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సన్నమూరి వీరబ్రహ్మం అధ్యక్షత వహించారు. పంచవృత్తి దారుల సమన్వయకర్త ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడి నిర్ణయాలతో పాలన సాగింది అసంఘటిత శ్రామిక జనావళి అతి ఈ పంచవృత్తి దారులకు సంక్షేమ పథకాలను అందించాలని అన్నారు. అందుకోసం వృత్తి దారుల మధ్య అవగాహన కోసం ఈ సైకిల్ యాత్ర లో గ్రామీణ వృత్తి దారులను కలుసుకుంటూ తమిళనాడు వరకు ఈ సైకిల్ యాత్ర సాగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కీనల శివరామ వరప్రసాద్, సన్నమూరి రాఘవాచారి, పూసపాటి మోహన్, షేక్ మహెభూ ఇతరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న వృత్తి దారులు ఈ సైకిల్ యాత్ర కు మద్దతు తెలియజేశారు.

## అమెరికా దురాక్రమణను ఖండించాలి

**చీమకుర్తి, జనవరి 11, ప్రభాతవార్త**



వెనుజులాపై అమెరికా సామ్రాజ్యవాద దురాక్రమణ దాడి అంశంపై సిపిఎం చీమకుర్తి మండల కమిటీ ఆధ్వర్యంలో పంగులూరు కృష్ణయ్య భవన్ లో బెజవాడ శ్రీను అధ్యక్షతన ఆదివారం సదస్సు జరిగింది. ఈ సదస్సులో ముఖ్య వక్త సిపిఎం జిల్లా కార్యదర్శిషేక్ మాబు మాట్లాడుతూ వెనుజులాపై అమెరికా సామ్రాజ దురాక్రమ ను ప్రతి ఒక్కరు ఖండించాలని కోరినారు. అమెరికా అసలు లక్ష్యం వెనిజులలోనే అపారమైన చమురు నిక్షేపాలు కొల్లగొట్టటం, వెనిజులలోని ఆయిల్ పై తమ పెత్తనం కోసం అమెరికా సామ్రాజ్యవాద వెనిజులా దేశ అధ్యక్షుడు మధురోని వారి భార్యను కిడ్నాప్ చేయడం దుర్మార్గమైనటువంటిది అన్నారు. అమెరికా ఎత్తుగడల గురించి ప్రపంచంలో రకరకాల అభిప్రాయాలు ఏర్పడుతున్నాయని మధురో ని పట్టుకోవడం కాదని అసలు లక్ష్యం చైనా అన్నది వాటిలో ఒకటి, చైనాను దెబ్బతీసేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం జిప్స్ అందకుండా, ఇప్పటికి ఒక వ్యూహం అమలు చేస్తున్నారు. అక్కడ చమురు స్వాధీనం చేసుకుంటే చైనాకు సరఫరా నిలిపివేయచ్చు, మరో ప్రధాన సరఫరాదారు ఇరాన్ మీద కూడా మిలిటరీ చర్య ద్వారా దాని ఆక్రమించుకునేందుకు అమెరికా చూస్తున్నది ఇదే సమయంలో మరో ప్రధాన వనరుగా ఉన్న రష్యన్ కూడా చైనా నుంచి దూరం చేయాలనే ఎత్తుగడ ముందే దానిలో భాగంగానే ఉక్రేన్ లో కోరిన ప్రాంతాలను అప్పగించేందుకు కూడా సిద్ధపడుతున్నట్లు ట్రంప్ తీరు ఉన్నాయని ఇలాంటి దుర్మార్గాలను ప్రజాస్వామ్యక వాదులు అంత కూడా తీవ్రంగా ఖండించాలని రానున్నటువంటి రోజుల్లో అమెరికన్ సామ్రాజ్యవాదం దూకును అడ్డుకోవడానికి ప్రజలంతా ఐక్యంగా తిప్పి కొట్టాల్సిన అవసరం ఉన్నదని చెప్పి భారతదేశ ప్రభుత్వం కూడా వెనుజులాపై దాడులను ఖండించాలని ఈ సందర్భంగా మాట్లాడినారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు కాలం సుబ్బారావు,పమిడీ వెంకటరావు మండల కార్యదర్శి పల్లా పల్లి ఆంజనేయులు మండల నాయకులు టి రామారావు, పి సురేష్, సిహెచ్ కొండయ్య, కే శ్రీనివాస్ రెడ్డి,నుగ్గు శ్రీను బి ఓబులేషు, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాదారణ పొందిన వైద్య శిబిరం 175 మంది రోగులకు పరీక్షలు

**జె.పంగులూరు, జనవరి 11, ప్రభాతవార్త**





మానవసేవే మాధవసేవ అంటూ ప్రజలకు ఉచిత సేవలు అందించటంలో ఎంతో ఆనందం ఉందని జిల్లా డి. ఎం. హెచ్. ఓ. డాక్టర్ పి. వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని ముప్పవరం గ్రామంలో శ్రీ సాయి ఫంక్షన్ హాల్ లో ఎన్.జి.రంగా సేవ ఫౌండేషన్ ఒంగోలు వారు, శ్రీరామ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరానికి ముఖ్యఅతిథి జిల్లా డి.ఎం.హెచ్.ఓ. డాక్టర్ టి.వెంకటేశ్వర్లు, సాయి సేవ సమితి సభ్యులు శ్యామ సుందర్ ఆదివారం ఉదయం 10 గంట లకు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్.జి. రంగా సేవ ఫౌండేషన్ సభ్యులు డి వీరనారాయణ మాట్లాడుతూ ఉదయం 10 గంటలకు ప్రారంభించిన శిబిరం మధ్యాహ్నం 3 గంటల వరకు కొనసాగింది అన్నారు. ప్రజలు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఖరీదైన వైద్యం అందుతున్న ఈ రోజుల్లో ఉచిత వైద్య శిబిరాలు ద్వారా ప్రజలు ఆరోగ్యంగా జీవించాలని కోరారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో శ్రీరామ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ చపల వైషు వంశీకృష్ణ నేతృత్వంలో వైద్యులు 175 మంది రోగులు హాజరై తమ ఆరోగ్యాన్ని పరీక్షలు చేయించుకున్నారని, వీరందరికీ 15 రోజులు పాటు ఉచితంగా మందులు అందజేశారు అన్నారు. శ్రీరామ్ హాస్పిటల్లో నాలుగు నెలల పాటు ఉచితంగా ఔట్ పేషంట్ సేవలందించి, వైద్య పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ సిహెచ్ వంశీకృష్ణ, డాక్టర్ సిహెచ్ కుమారి, డాక్టర్ సానాల ధీరజ్ బాబు, డాక్టర్ కొప్పోలు సోమిత్ర పల్లవ్, డాక్టర్ కాగా చైతన్య ప్రియ, డాక్టర్ జోనే సృజన్ సేవలందించారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర రావు, చుంచు శేషయ్య, నాగినేని అవనేంద్ర ప్రసాద్, గుండవరపు కోటేశ్వర రావు, మండవ శ్రీనివాసరావు, మోపర్తి సాంబశివరావు, గరిమిడి జగన్మోహన్ రావు, మోపుర్తి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, **KASIREDDY THRINADH** (Old Name) S/o **KASIREDDY RAMA SUBBAREDDY,** residing at D.No.12-30c, Sankavaram Village, Sankavaram Post, Kanigiri Mandal, Markapuram District- - 523254, Andhra Pradesh, India. I have Changed my name as **KASIREDDY THRINADH REDDY** (New Name) S/o **KASIREDDY RAMA SUBBAREDDY,** Hereafter my name is known as **KASIREDDY THRINADH REDDY** (New Name) S/o **KASIREDDY RAMA SUBBAREDDY.**

ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

## ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు

**సంతనూతలపాడు, జనవరి 11. ప్రభాతవార్త**



సంతనూతలపాడు లోని వడ్డెర పాలెం కమ్యూనిటీ హాల్ వద్ద ఆదివారం రాత్రి వడ్డెర సంఘం నాయకులు వడ్డే ఓబన్న జయంతి వేడుకలు వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఓబన్న చిత్రపటానికి మాజీ జెడ్పిటిసి తన్నీరు శ్రీనివాసరావు, డాక్టర్ నిరంజన్, వడ్డెర సంఘం నాయకులు కుంచాల లక్ష్మణ్, కుంచాల అంజి, తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు కరుకు సుబ్బారావు ఒగిరాల వీర రాఘవులు, కుంచాల ఆంజనేయులు, తన్నీరు భువన్న శీను , కుంచాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు..

# అన్ని దానాల్లోకెల్లా విద్యాదానం ఎంతో గొప్పది

### రాష్ట్ర మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోలా స్వామి










**ఒంగోలు, ప్రభాతవార్త**

అన్ని దానాల్లోకెల్లా విద్యాదానం ఎంతో గొప్పదని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి అన్నారు. ఒంగోలు లో జరుగుతున్న పీవీఆర్ హైస్కూల్ శతాబ్ది ఉత్సవ వేడుకల్లో ఆదివారం ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు, సంతనూతల పాడు ఎమ్మెల్యే బీఎన్ విజయ్ కుమార్‌లతో కలిసి వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి రవి కుమార్ మాట్లాడుతూ తరాలు మారినా, యుగాలు మారినా విద్యను మించి నది మరొకటి లేదన్నారు. భోజనం పెట్టి ఒక పూట సంతృప్తి పరచవచ్చని, విద్య నేర్చుకుంటే తనతో పాటు పది మందిని బతి కించే స్థాయి ఉంటుందన్నారు. ఒంగోలులోని వీపీఆర్ హైస్కూల్ వందేళ్లు పూర్తి చేసుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. మంత్రి స్వామి మాట్లాడుతూ పీవీఆర్ హైస్కూల్ అభివృద్ధి చేసేందుకు సమీపంలో ప్రీమెట్రిక్ హాస్టల్ నిర్మించనున్నట్లు చెప్పారు. తూర్పుపాలెంలో ఉన్న హాస్టల్‌ను రూ.3.70కోట్లతో ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ సహకారంతో నిర్మించను న్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే జనార్ధన్‌రావు మాట్లాడుతూ పీవీఆర్ హైస్కూల్‌లో చదువుకున్న వారిలో అనేక మంది గొప్ప స్థాయిలో ఉన్నారన్నారు. అందరూ ఒక సారి కలుసుకునే విధంగా వందేళ్ల ఉత్సవాలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. పీవీఆర్ హైస్కూల్ అభివృద్ధికి తన సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్య ద్వారానే సామాజిక న్యాయం సాధ్యం అవుతుందన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తి స్థాయిలో మౌలిక వసతులు కల్పిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి అయిన రిటైర్డ్ డీజీపీ నందూరి సాంబశివరావు, పీడీసీసీ బ్యాంకు చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య, ఉడా చైర్మన్ షేక్ రియాజ్, ఒంగోలు నగర పాలక సంస్థ కమీషనర్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## హరిహర క్షేత్రంలో ఘనంగా గంగాళోత్సవం విశేష అలంకారంతో భక్తులకు దర్శనం ఇచ్చిన గోదా రంగ నాధ స్వామి

**చీమకుర్తి, జనవరి 11, ప్రభాతవార్త**



ధనుర్మాసం సందర్భంగా చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో శ్రీ గోదా దేవి అమ్మవారికి గంగాళోత్సవం వేడుకలు ఘనంగా ఆదివారం నిర్వహించారు. ఆలయ ట్రస్ట్ సభ్యురాలు శిద్దా లక్ష్మీపద్మావతి నేతృత్వంలో వేడుకలలో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. మర్చిపోయిన మన హిందు పండగ సాంప్రదాయాలను నేటి తరాలకు గుర్తు చేస్తూ లక్ష్మీ పద్మావతి ఈ వేడుకలు వైభవంగా నిర్వహించి హిందు పండగ విశిష్టతను, సంప్రదాయాలను చాటి చెప్పారు. శ్రీరంగం దేవస్థానం లో నిర్వహించే విధంగా ఈ వేడుకలు నిర్వహించడం విశేషంగా చెప్పవచ్చని ఆలయ అర్చకులు తెలిపారు ధనుర్మాసం ఆదివారం శ్రీ హరిహర క్షేత్రం మహిళలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి అమ్మవారిని, స్వామి వారిని దర్శించుకున్నారు ప్రత్యేక పూజలు నిర్వహించి న శిద్దా లక్ష్మీ పద్మావతి వారి కుటుంబ సభ్యులు ధనుర్మాసం సందర్భంగా చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో ఆదివారం శిద్దా లక్ష్మీపద్మావతి క్షేత్రంలో వేంచేసివున్న సర్వ దేవతలకు విశేష పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు అందుకున్నారు. శిద్దా లక్ష్మీ పద్మావతి,సువాసినిలతో కలసి గోదాదేవికి సంప్రదాయ పద్ధతి లో గంగాళోత్సవం తో పాటుగా కూడరై ప్రసాదం నైవేద్యం సమర్పించారు. అమ్మవారి కీర్తనలను, భజనలు చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో సాక్యత్తూ వైకుంఠం తలపించింది. ధనుర్మాసం సందర్భంగా క్షేత్రంలో వేంచేసి ఉన్న శ్రీ గోదా దేవి సమేత శ్రీ రంగ నాధ స్వామి వారికీ ప్రాతకాలంలో స్వామివారికి అమ్మవారికి తిరుప్పళ్లాండు, తిరుప్పాల్లెలుచి, తిరుప్పావై పారాయణం ప్రధమ ఆరాధన, పూజ, అర్చన పూలతో అలంకారం నైవేద్యం హారతి సాత్తుమోరై 27 వ పాశురం సమర్పణ నిర్వహించారు. గంగాళోత్సవం శాశ్వత ఉభయ దాతలుగా పువ్వాడ లక్ష్మీనరసింహా స్వామి, సౌజన్య దంపతులు వ్యవహారించారు. ఆర్యవైశ్య మహిళా అధ్యక్షురాలు సువర్ణ,పల్లపోతు పద్మ,అరుణ,ఆర్యవైశ్య వాసవి మహిళా సభ్యులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శిద్దా వెంకటేశ్వర్లు, వెంకట సుబ్బమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాదాలు,ఉచిత బస్ సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఆలయ అర్చకులు సుబ్రహ్మణ్యం శర్మ,హరి కుమారా చార్యులు, హరికృష్ణ శర్మ తదితరులు భక్తులకు తీర్థప్రసాదాలు అందచేసారు.



## అమెరికాలో ఆచూకీ లభించని హరికృష్ణ రెడ్డి

**అద్దంకి, జనవరి 11, ప్రభాతవార్త :**



అమెరికాలో ఉన్నత విద్య పూర్తి చేసి ఉద్యోగ ప్రయత్నాల్లో ఉన్న ప్రకాశం జిల్లా సంతమాగులూరు మండల కేంద్రానికి చెందిన హరికృష్ణ రెడ్డి 13 రోజులుగా అదృశ్యంగా ఉన్నాడు. కారసాని లక్ష్మారెడ్డి-పద్మల దంపతుల ఏకైక కుమారుడైన అతడు గత నెల డిసెంబర్ 22న విహారయాత్రకు ఒంటరిగా వెళ్లినట్లు కుటుంబానికి తెలిపాడు. డిసెంబర్ 30 వరకు స్నేహితులతో ఫోన్‌లో మాట్లాడిన హరికృష్ణ రెడ్డి, ఆ తర్వాత పూర్తిగా అందుబాటులో లేకుండా పోయాడు.డిసెంబర్ 31న అతడు బస చేసిన లాడ్జిని ఖాళీ చేసినట్లు పోలీసులు గుర్తించగా, ఆ తరువాత అతని కదలికలపై ఎలాంటి ఆధారాలు లభించలేదు. తీవ్రమైన శీతల వాతావరణం ఉన్న ప్రాంతంలో అతడు అదృశ్యమవడం కుటుంబ సభ్యుల్లో ఆందోళనను పెంచుతోంది. అతని ఆచూకీ కోసం అమెరికా పోలీసులు, స్నేహితుల సహకారంతో గాలింపు కొనసాగుతోంది. హరికృష్ణ రెడ్డి క్షేమంగా తిరిగి రావాలని గ్రామస్తులు ప్రార్థనలు చేస్తుండగా, ప్రభుత్వాలు జోక్యం చేసుకోవాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

## అమెరికాలో హరికృష్ణ రెడ్డి ఆచూకీకై ప్రభుత్వాలు చర్యలు

### - మంత్రి గొట్టిపాటి వెల్లడి - వార్తకు స్పందన

**అద్దంకి, జనవరి 11, ప్రభాతవార్త :**



అమెరికాలో అదృశ్యమైన కారసాని హరికృష్ణ రెడ్డి ఆర్థిక, వ్యక్తిగత పరిస్థితులను గుర్తించేందుకు ప్రభుత్వ స్థాయిలో అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతున్నట్టు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. ఈ నేపథ్యంలో వార్తా దినపత్రిక మెయిన్ పేజిలో ప్రచురితమైన అమెరికాలో హరికృష్ణ రెడ్డి ఆచూకీ ఎక్క?" అనే కథనంపై మంత్రి స్పందించారు.హరికృష్ణ రెడ్డి కుటుంబ సభ్యులతో చర్చించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్, సంతమాగులూరు మండల టీడీపీ అధ్యక్షులు చేవూరి వాసురెడ్డి తో కూడా ఈ విషయంపై చర్చించారు. అమెరికాలో హరికృష్ణ రెడ్డి ఆచూకీ కోసం విదేశీ వ్యవహారాల అధికారులతో సంప్రదించి చర్యలు తీసుకుంటానని, దీనికి సంబంధించిన వ్యవహారాలను విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖతో సమన్వయం చేసి, కుటుంబ సభ్యులకు పూర్తి సమాచారం అందిస్తామని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు.

## నేడే పంగులూరులో రోటరీ డిస్టిక్ గవర్నర్ పర్యటన

**జె.పంగులూరు జనవరి 11 ప్రభాతవార్త**

మండల కేంద్రం పంగులూరులోని రోటరీ క్లబ్ కు అధికారిక పర్యటన నిమిత్తం రోటరీ డిస్టిక్ గవర్నర్ (3150) ఎస్ వి రాంప్రసాద్ విచ్చేస్తున్నారని రోటరీ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ బత్తుల వీరనారాయణ రావు, రాయిని రామారావు ఆదివారం తెలిపారు. సోమవారం ఉదయం 9 గంటల నుండి రెండు గంటల వరకు పంగులూరులో పర్యటిస్తారని తెలిపారు.

### లీగలైజ్ సర్టిఫికేట్ తెచ్చుకొని అర్హత ఉంటే

# ఆన్లైన్ చేసి పట్టాదారు పాసుపుస్తకం ఇస్తాం..

### - ఒంగోలు ఆర్డీవో లక్ష్మీప్రసన్న..

**సంతనూతలపాడు, జనవరి 11, ప్రభాతవార్త**





బాచిన రాఘవమ్మ అనే భూమి హక్కుదారు లీగలైజ్ సర్టిఫికేట్ దాఖలు చేస్తే తదుపరి అర్హత ఉంటే ఆమెకు చెందవలసిన 1. 95 ఎకరాలు ఆన్లైన్ ప్రక్రియ చేసి పట్టాదారు పాసుపుస్తకం జారీ చేయడం జరుగుతుందని ఒంగోలు ఆర్డీవో కె. లక్ష్మీప్రసన్న తెలిపారు. సంతనూతలపాడు మండల రెవెన్యూ కార్యాలయంలో ఆదివారం జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆర్డీఓ లక్ష్మీప్రసన్న పాల్గొని మాట్లాడారు.. ఆర్డీవో లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ దీనిపై వివిధ దినపత్రికల్లో వచ్చిన విషయాన్ని ఆమె ప్రస్తావిస్తూ దీనిపై వాస్తవ విషయాలను తెలియ చేస్తున్నామన్నారు. సంతనూతలపాడు మండలం కామేపల్లివారిపాలెం గ్రామానికి చెందిన వృద్ధురాలు బాచిన రాఘవమ్మకు మండలంలోని కామేపల్లి వారి పాలెం గ్రామము నుండి ఏండ్లూర్ డొంక వెళ్లే రహదారిలో 1.95 ఎకరా ల భూమి ఆమె అధీనంలో ఉన్నది. అయితే రెవిన్యూ , రికార్డుల ప్రకారం 80 సెంట్లు మాత్రమే ఆన్ లైన్ నమోదు చేసారు.. తమ అధీనంలో ఉన్న దాని ప్రకారం 1. 95 ఎకరాల భూమిని ఆన్ లైన్ చేయాలని దరఖాస్తులో రాఘవమ్మ రెవెన్యూ శాఖను కోరారు. దీనిపై ఆర్డీవో లక్ష్మీ ప్రసన్న వివరణ ఇస్తూ రెవెన్యూ రికార్డులకు సంబంధించి 1 ఏ, 1బి తదితర రికార్డుల ప్రకారం సదరు రాఘవమ్మకు 80 సెంట్లు మాత్రమే భూమి ఉన్నదని దాని ప్రకారమే 2014 సంవత్సరంలో ఆన్లైన్ నమోదు చేశారని తెలిపారు.అయితే వీరికి చెందవలసిన మరో 1.15 ఎకరాల భూమిని ఆ భూమి పక్కనే ఉన్న మరో రైతు జాగర్లమూడి బ్రహ్మయ్యకు ఆన్లైన్ లో నమోదు చేశారని దానిని సవరించాలని సదరు దరఖాస్తుదారులు, రాఘవమ్మ, బ్రహ్మయ్యలు కోరారని ఆమె పేర్కొన్నారు.1925 సం.లో గ్రామానికి చెందిన తుమ్మల కోటయ్య అనే వ్యక్తి ఆ పక్క గ్రామమైన మంగమూరుకు చెందిన వారి దగ్గర 1.95 ఎకరాల భూమిని కొనుగోలు చేసినట్టు దరఖాస్తుదారులు ఈ సందర్భంగా రెవిన్యూ అధికారులకు తెలియజేశారు. .అయితే ఆ రికార్డులను ప్రస్తుతం అనుభవదారైన తుమ్మల రాఘవమ్మ, ఆమె వారసులు కామని వెంకట్రావు 1925 సం.లో కొనుగోలు చేసిన ఈ భూముల పత్రాలను ఆర్డీవో లక్ష్మీప్రసన్న, తాహ సిల్దార్ నారాయణరెడ్డి లకు ఈ సందర్భంగా అందజేశారు. నేటి వరకు ఈ భూముల డాక్యుమెంట్స్ ను దరఖాస్తుదారులు తమకు న అందజేయలేదని, ప్రస్తుతం మాత్రమే వీటి కాపీలను అందజేశారని ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న తెలిపారు. 1925 వ సంవత్సరంలో 1.95 ఎకరాలను కొనుగోలు చేయగా, 2014వ సంవత్సరంలో దీనికి సంబంధించి రెవెన్యూ రికార్డులలో 80 సెంట్లు భూమిని నమోదు చేయగా అప్పుడు ఎందుకు ప్రశ్నించలేదని ఆర్డీవో లక్ష్మీప్రసన్న వారిని సందర్భంగా ప్రశ్నించారు. రెవెన్యూ రికార్డుల ప్రకారం సర్వే నెంబరు 757 లోగల 17 ఎకరాల 62 సెంట్లు భూమికి గాను సదరు జాగర్లమూడి బ్రహ్మయ్యకు3 ఎకరాల 39 సెంట్లు భూమి రెవిన్యూ రికార్డుల్లో నమోదైనది. దీనికి సంబంధించి బ్రహ్మయ్యకు 3.775 సెంటు భూమి ఇనాంగా ఉన్నట్టు ఆర్డీఓ తెలిపారు. సదరు భూమి హక్కుదారు మ్యుటేషన్ కు ధరఖాస్తు కూడా చేయ లేదని వారు తెలిపారు. ముందుగా మ్యుటేషన్ కు దరఖాస్తు చేయాలని సూచించారు. అంతేకాకుండా సబ్ రిజిస్టర్ కార్యాలయం కాపీలను, ఈసీలను మ్యానువల్ కాపీలను తదితర అన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించి చట్టపకారం చర్యలు తీసుకుంటామని ఒంగోలు ఆర్టీవో లక్ష్మీ ప్రసన్న, సంతనూతలపాడు తాహ సిల్దార్ నారాయణ రెడ్డి లు పేర్కొన్నారు. ముఖ్యంగా అన్ని రికార్డులను పరిశీలించి సదరు భూమి హక్కుదారు బాచిన రాఘవమ్మ లీగ లైజ్ సర్టిఫికెట్ తీసుకొని వస్తే తదుపరి వారికి అర్హత ఉంటే వారి భూమిని చట్ట ప్రకారం ఆన్ లైన్ చేసి పట్టాదారు పాసు పుస్తకం ఇస్తామని ఆర్డీవో లక్ష్మీ ప్రసన్న తెలిపారు.సమావేశంలో తహశీల్దార్ ఎస్ ఎల్ నారాయణరెడ్డి డీటీ. ఎన్. మాబు సుభాని, ఆర్ఐ.రామ్ తేజ్, వీఆర్వో, కుమార్, దరఖాస్తుదారులు బాచిన రాఘవమ్మ, వారి కుమార్తెలు, అల్లుడు వెంకట్రావు, వారి కుటుంబీకులు పాల్గొన్నారు..

6_6.qxd 1/11/2026 11:41 PM Page 1



## రహదారిపై మోరాయించిన గ్రానైట్ లారీ.. నిలిచిపోయిన ట్రాఫిక్





**బల్లికురవ, జనవరి 11 ,ప్రభాతవార్త**
బల్లికురవ మార్టూరు రహదారిలో నక్కబొక్కలపాడు వద్ద భారీ గ్రానైట్ లారీ రోడ్డుపైనే మోరాయించడంతో వెనుక ముందు వెళ్లే వాహనాలు రహదారిపైనే రిలిచిపోయాయి. ఆదివారం మధ్యాహ్నం బల్లికురవ గ్రానైట్ క్వారీల నుండి ముడి రాయితో మార్టూరు వెళ్తున్న క్రమంలో నడి రోడ్డుపై మోరాయించింది. ద్విచక్ర వాహనాల మినహా మిగిలిన లారీలు బస్సులు వెళ్లేందుకు రోడ్డు మూసుకుపోవడంతో రెండు వైపులా భారీగా వాహనాలు నిలిచి పోయాయి. మరో వైపు కొనిదేన రహదారిలో కల్వర్టులు నిర్మాణ దశలో ఉండటంతో డైవర్షన్ రహదారుల గుండానే వాహనాలు ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది. గ్రానైట్ లారీలు ఆ వైపుగా వెళ్తే అ రహదారిలో కూడా రవాణా నిలిచిపోయే ప్రమాదం ఉంది.

## జాతీయ ఎడ్ల స్థాయి పందేలకు అదిరిన ప్రారంభ ఆరంభోత్సవం

- కదలివచ్చిన రాష్ట్ర పార్టీ నేతలు అట్రాక్షన్‌గా మారిన బైరెడ్డి సిద్దార్థరెడ్డి
- ఎమ్మెల్యే తాటిపర్తి అంటూ హోరెత్తిన సభ ప్రాంగణం
- వక్తల ప్రసంగాలలో తాటిపర్తి పేరు, బైరెడ్డిపేరు వచ్చినప్పుడల్లా జిందాబాద్‌లతో మార్మోగిన ఎడ్లపందేల గ్రౌండ్
- ఎడ్లపందేలు చూసేందుకు తండోప తండాలుగా కదిలి వచ్చిన జనం
- తిరునాళ్ల చందంగా మారిన ప్రాంగణం





**యర్రగొండపాలెం, జనవరి 11, ప్రభాతవార్త**
యర్రగొండపాలెంలో రెండు పళ్ళ విభాగ పోటీ ఎడ్ల పందాలు ప్రారంభమయ్యాయి. మొదటి రోజు మొత్తం రెండు పళ్ళ విభాగంలో రాష్ట్రంలోని నలుమూలల నుంచి వచ్చిన 15జతల ఎద్దులు పాల్గొన్నాయి. ఈ ఎడ్ల పందాలు తెలుగు సంప్రదాయంలో భాగమైన సంక్రాంతి సంబరాల సందర్భాన్ని పురష్కరించుకుని జాతీయ స్థాయి పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ప్రధాన బస్టాండ్ నుంచి పుల్లలచెరువు రోడ్డులోని ఎడ్ల పందేలు జరిగే ప్రాంగణం వరకు మొత్తం గ్రామాలలో జరిగే తిరునాళ్ళను తలపించింది. రోడ్డుకు ఇరువైపులా చెరుకు గడేలు, లబ్బరు బొమ్మల అమ్మకపు దుకాణాలు వెలవడంతో తిరునాలు జరిగే చందంగా మారిపోయింది. దాంతో పాటు ఎడ్లపందేల ప్రారంభం రోజు రాష్ట్ర నేతలు వస్తుఉండడంతో గ్రామాల నుండి ఆ పార్టీ శ్రేణులు క్యూకట్టడంతో అక్కడంత ట్రాఫిక్ అంతరాయంతో ఇబ్బందులకు గురి అయ్యారు. ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనాలు అక్కడే అందుబాటులో ఉండడంతో ఎడ్ల పందేలు చూసేందుకు జనం భారీగా కదలి వచ్చారు. ముఖ్యంగా మహిళలు కదలి రావడం ఆశ్చర్యం గొలపక మానదు. అయితే సంక్రాంతి పండుగకన్న ముందు ఎడ్లపందేల తిరునాళ్ళ యర్రగొండపాలెం శాసనసభ్యులు తెచ్చారనే చర్చ జరుగుతుంది. యర్రగొండపాలెం నియోజకవర్గ శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి ఎడ్ల బలప్రదర్శన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ప్రకాశం జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, దర్శి శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, ప్రకాశం జిల్లా జడ్పీచైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి కనిగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి దద్దాల నారాయణ, మార్కాపురం మాజీ శాసనసభ్యులు జంకే వెంకటరెడ్డి, పూర్వపు శాసనసభ్యులు కేపి కొండారెడ్డి ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సభకు శాసనసభ్యులు చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఇక యర్రగొండపాలెం పేరు రాష్ట్ర స్థాయిలో మార్మోగే విధంగా రాజకీయ చిత్రపటంలో మొదటి స్థానంలో నిలిచిందని చంద్రశేఖర్‌కు ఇక ఎదురే లేదని వ్యాఖ్యానించారు. యర్రగొండపాలెం ఎమ్మెల్యేగా మీరు గెలిపిస్తే ఈ రోజు ప్రతిపక్షంగా రాష్ట్రస్థాయిలో పార్టీ గొంతుక అయి నిలబడిన వ్యక్తిగా చంద్రశేఖర్‌కు తిరిగే లేదని పలువురు వక్తలు తమ ప్రసంగాల్లో తెలిపారు.

## లయన్స్‌క్లబ్ ఆఫ్ దర్శి స్నేహ ఆధ్వర్యంలో వృద్దులకు అన్నదానం





**దర్శి, జనవరి 11, ప్రభాతవార్త**
లయన్స్‌క్లబ్ ఆఫ్ దర్శి స్నేహ ఆధ్వర్యంలో హంగర్ సర్వీస్ వీక్‌లో భాగంగా జనవరి 3వ తేదీ నుండి 11వ తేదీ వరకు తొమ్మిది రోజులు వివిధ రకాల సేవా కార్యక్రమాలను జిల్లా గ్యాట్ మార్కెటింగ్ చైర్ పర్సన్ కల్లూరి విద్యా సాగర్‌రెడ్డి పర్యవేక్షణలో ప్రతి రోజు నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా 9వ రోజు దర్శి మండలం వెంకటాచలంపల్లి వద్ద ఉన్నటువంటి కాశినాయన వృద్దాశ్రమంలో ఉన్నటువంటి 80 మంది వృద్దులకు అన్నదాతన వితరణ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ భోజన కార్యక్రమానికి దాత లయన్స్‌క్లబ్ స్నేహ అధ్యక్షులు తమ్మవరపు ఫణిబాబు సహకరించారు. ఈ క్యాక్రమంలో డాక్టర్ మేడికొండ మల్లారెడ్డి, జీఎల్‌టీ కోఆర్డినేటర్ మానం రామాంజనేయులు, స్నేహక్లబ్ ప్రెసిడెంట్ తమ్మవరపు ఫణిబాబు, సెక్రటరీ పానుగంటి సత్యనారాయణ గుప్తా, క్లబ్ ట్రెజరర్ గుడిపాటి అశోక్, క్లబ్ సభ్యులు గువ్వల శ్రీనివాసరెడ్డి, గుడిపల్లి శ్రీధర్‌రావు, బిజ్జం నాగార్జునరెడ్డి, కాశినాయన ఆశ్రమ నిర్వాహకులు తదితరులు అన్నదాత వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బూచేపల్లి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు

**దర్శి, జనవరి 10, ప్రభాతవార్త**
దర్శి ఎమ్మెల్యే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మల ఆధ్వర్యంలో దర్శిలోని శ్రీ వెంకటేశ్వరస్వామి గుడి ఎదురు హ్యాపీ హోమ్స్ రోడ్డు పొదిలి రోడ్డు నందు మహిళా రాణులకు రంగవల్లి ముగ్గుల పోటీలు 13వ తేదీ అనగా మంగళవారం ఉదయం మధ్యాహ్నం 3గంటలకు సంక్రాంతి సంబరాల్లో భాగంగా ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 15 సంవత్సరాలు పైబడిన వారు మాత్రమే ముగ్గుల పోటీల్లో పాల్గొనాలని వారు తెలిపారు. తుది నిర్ణయం కమిటీ వారిదే అన్నారు. మొదటి బహుమతి ఫ్రిజ్, రెండో బహుమతి 31ఎల్ఈడీ టీవీ, మూడవ బహుమతి వాషింగ్ మిషన్, నాల్గువ బహుమతి టేబుల్ గ్రైండర్, ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ పోటీలకు ముఖ్య అతిధులుగా దర్శి ఎమ్మెల్యే వైసీపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మలు పాల్గొని బహుమతులు అందజేస్తారు. పూర్తి వివరాలకు సెల్ నెంబర్లు 9885099840, 9985130929, 7981340290 నంబర్లకు సంప్రదించాలన్నారు.

## ఉత్సాహంగా ముగిసిన జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ పోటీలు



**దర్శి, జనవరి 11, ప్రభాతవార్త**
స్థానిక కురిచేడు రోడ్డులోని మాదాసు నారాయణ ఇండోర్ స్టేడియం నందు శనివారం సాయంత్రం 7 గంటలకు ప్రారంభమైన జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ పోటీలు ఆదివారం ఉదయం 11 గంటలకు ఉత్సాహంగా ముగిశాయి. ఈ పోటీలను స్థానిక సీఐ వై.రామారావు రాష్ట్ర బ్యాడ్మింటన్ మాజీకార్యదర్శి సీహెచ్ రఘు కిరణ్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలలో ప్రతి ఒక్కరూ పాల్గొని ఆరోగ్యంగా ఉండాలన్నారు. ఈ పోటీల్లో దాదాపు 100 టీమ్స్ పాల్గొన్నారు. ఈ పోటీల్లో మొదటి బహుమతి 25000 చీరాలకు చెందిన నాగ వివేక్, రెండో బహుమతి రూ.15వేలు దర్శికి చెందిన అంజి సుమత్, మూడో బహుమతి రూ.10వేలు పొదిలికి చెందిన రమేష్ రహమాన్, నాలుగో బహుమతి రూ.5వేలు దర్శికి చెందిన సుధాకర్, డాక్టర్స్ హర్సన్ గెలుపొందడం జరిగిందని కమిటీ సభ్యులు సూరే సత్యనారాయణ, జక్కా అశోక్, సూరే వెంకీ, సముద్రాల మణికంఠలు తెలియజేయడం జరిగింది.

## పేకాట శిబిరంపై పోలీసుల దాడులు



**తాళ్లూరు,జనవరి11,ప్రభాతవార్త**
మండలంలోని తూర్పు గంగవరం గ్రామ శివారులో పేకాట శిబిరం పై పోలీసులు ఆదివారం దాడి చేశారు. ఎస్ఐ ఎస్. మల్లికార్జునరావు ఆధ్వర్యంలో దాడి చేసి 8 మంది పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకొని. వారి వద్ద నుంచి రూ. 14260 నగదు స్వాధీనం చేసుకున్నారు.దాడుల్లో కానిస్టేబుల్‌లు ఏడు కొండలు, బ్రహ్మనాయుడు, రాములు, మాల కొండయ్య, వాసు,ఉన్నారు.

## గ్రామ దేవతల ఆలయాలలో ప్రత్యేక పూజలు



**బల్లికురవ, జనవరి 11, ప్రభాతవార్త**
గ్రామ దేవతల ఆలయాలలో ఆదివారం ప్రత్యేక పూజలు కొనసాగాయి. భక్తుల పాలిట కొంగుబంగారమై బాసిల్లుతున్న వీర్ల గంగమ్మ తల్లి ఆలయంలో అమ్మవారిని సర్వాంగ సుందరంగా అలంకరించారు. గ్రానైట్ వాహనాల యాజమానులు అమ్మవారి సన్నిధిలో తమ వాహనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గొర్రెపాడు అంకమ్మ తల్లి ఆలయంలో ఉమ్మడి ప్రకాశం, గుంటూరు జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి తమ మొక్కుబడులు చెల్లించుకున్నారు. పోలేరమ్మ తల్లి,అంకమ్మ, రేణుకమ్మ, తల్లి ఆలయాలలో వేకువ జాము నుండి భక్తులు తమ మొక్కుబడులను చెల్లించుకున్నారు. ఆలయాల వద్ద అన్న సంతర్పణ కార్యక్రమాలు కొనసాగాయి. సాయంత్రం వేళ ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కొనసాగింది.

## కృతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ




**దర్శి, జనవరి 11, ప్రభాతవార్త**
కృతి ఫౌండేషన్ తరుపున ప్రకాశం జిల్లా దర్శి నియోజకవర్గం ఆటో నగర్ అద్దంకి రోడ్డులో ఉన్న 50 మందికి దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కృతి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఆకురాతి వెంకట అశ్వని స్టేట్ కో-ఆర్డినేటర్ ఉడత చంద్రశేఖర్ ముండ్లమూరు కోఆర్డినేటర్ డేవిడ్, తాళ్లూరు కో ఆర్డినేటర్ నందూరి సైదులు, దర్శి కోఆర్డినేటర్ విజయలక్ష్మి, దర్శి వాలంటీర్ జి.ఎలీన పాల్గొన్నారు.

## కూటమి పార్టీ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు

**దర్శి, జనవరి 11, ప్రభాతవార్త**
దర్శి కూటమి పార్టీ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు 14వ తేదీ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రభుత్వ కాలేజీ నందు ఉదయం 10గంటలకు పిల్లలకు, పెద్దలకు ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని, మధ్యాహ్నం 3గంటలకు మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుందని, ముగ్గుల పోటీలలో విజేతలకు మొదటి బహుమతి ఫ్రిడ్జ్, రెండో బహుమతి 43 స్మార్ట్ టీవీ, మూడో బహుమతి వాషింగ్ మిషన్, నాలుగో బహుమతి టేబుల్ టాప్ గ్రైండర్, ఐదో బహుమతి మిక్సి ఇవ్వడం జరుగుతుందని 15 సంవత్సరాలు దాటిన మహిళలు మాత్రమే అర్హులని తుది నిర్ణయం కమిటీ వారిదేనని ఈ పోటీలకు ముఖ్య అతిధులుగా దర్శి టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ కడియాల లలిత్ సాగర్, మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, కూటమి నేతలు పాల్గొంటారని, ఈ పోటీల్లో మహిళలు పిల్లలు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. పూర్తి వివరాలు సెల్ నెంబర్లు 7981854915,7661080205,6300080524,9391364268 నంబర్లను సంప్రదించాలన్నారు.

## రిటైర్డ్ ఉపాధ్యాయుడు లోకిరెడ్డికి ఘన సన్మానం



**దర్శి, జనవరి 11, ప్రభాతవార్త**
దర్శి రెడ్డి ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో లోకిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి రిటైర్డ్ టీచర్‌కి స్థానిక గౌతమి గ్రామర్ స్కూల్ నందు ఘనంగా సన్మానించడం జరిగింది. నవంబర్ 11న స్వచ్ఛంద పదవీ విరమణ చేశారు. కార్యక్రమానికి వాకా జనార్దన్‌రెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిధులుగా గౌతమి గ్రామర్ స్కూల్ అధినేత పి.రాజకేశవరెడ్డి, ఎస్‌వీఆర్ స్కూల్ అధినేత చింతా తిరుపతిరెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ధనిరెడ్డి వెంకటరెడ్డి, వెన్నపూస రామిరెడ్డి, చింతా ముక్కాలరెడ్డి, ముక్కు రమణారెడ్డి, పగడాల వెంకటేశ్వరరెడ్డి, జైహింద్‌రెడ్డి, డాక్టర్ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## మార్కాపురంలో ఎనామిల్ కార్మికుల గళం

- వేతనాల పెంపుకు జనసేన మద్దతు



**మార్కాపురం, జనవరి 11, ప్రభాతవార్త**
మార్కాపురం జిల్లా జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ కార్యాలయంలో ది మార్కాపురం ఎనామిల్ ఆపరేటర్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికుల వేతనాల పెంపు కోరుతూ కార్మిక సంఘాల నాయకులు జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్, మార్కాపురం ఎనామిల్ యూనియన్ అధ్యక్షులు ఇమ్మడి కాశీనాథ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎనామిల్ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, వేతనాల పెంపుకు సంబంధించిన డిమాండ్లపై ఇమ్మడి కాశీనాథ్ కార్మికులతో సుదీర్ఘంగా చర్చించారు. గతంలో ఎనామిల్ పలకల పరిశ్రమ యాజమాన్యంతో కలిసి నిర్వహించిన సమావేశాలు, వాటి ఫలితాలపై కూడా ఈ సమావేశంలో ప్రస్తావించారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి జనసేన పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వేతనాల పెంపు అంశాన్ని సంబంధిత యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా కృషి చేస్తామని ఇమ్మడి కాశీనాథ్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం ఎనామిల్ ఆపరేటర్స్ వర్కర్స్ యూనియన్ సభ్యులుపాల్గొన్నారు.

## కేంద్రమంత్రి, ఎమ్మెల్సీలతో బీజేపీ నేత డాక్టర్ ఏలూరి భేటీ



**మార్కాపురం, జనవరి 11,ప్రభాతవార్త**
పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో జరిగిన ఓ ప్రైవేట్ కార్యక్రమంలో కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మను, భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు, ఎమ్మెల్సీ సోము వీర్రాజును బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా హిందూ పండగలు, భారతీయ సంప్రదాయాలు, సంస్కృతి పరిరక్షణ అంశాలపై వారు సుదీర్ఘంగా చర్చించారు. దేశ సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడడంలో పండగలు, సంప్రదాయాల పాత్ర అత్యంత కీలకమని డాక్టర్ ఏలూరి అభిప్రాయపడ్డారు. యువతకు హిందూ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని తెలియజేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. భారతీయ విలువలు, సంప్రదాయాల పరిరక్షణకు భారతీయ జనతా పార్టీ నిరంతరం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి తెలిపారు.

## ఇరవై ఏళ్ల తర్వాత మళ్లీ కలిసిన మిత్రబంధాలు

- శ్రీవిద్య ట్యుటోరియల్స్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**మార్కాపురం, జనవరి 11, ప్రభాతవార్త**
పట్టణంలోని హవేలీ ఫంక్షన్ హాల్‌లో 2005-2006 విద్యా సంవత్సరంలో శ్రీవిద్య ట్యుటోరియల్స్‌లో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ గెట్ టు టుగెదర్‌ను ఘనంగా నిర్వహించారు. ఇరవై సంవత్సరాల అనంతరం మళ్లీ కలుసుకోవడం అందరిలోనూ ఆనందాన్ని నింపింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అప్పటి గురువులు శ్రీధర్, మహేష్, శర్మ, సుధాకర్, ప్రవీణ్‌లు హాజరై విద్యార్థులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులందరూ జీవితంలో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఇరవై ఏళ్ల తర్వాత ఈ విధంగా గెట్ టు టుగెదర్‌ను నిర్వహించడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని పూర్వ విద్యార్థులు తెలిపారు. జ్ఞాపకాలను పంచుకుంటూ, గురువులను సత్కరిస్తూ కార్యక్రమం ఆహ్లాదకర వాతావరణంలో సాగింది.

## కొత్తవారికి ఇల్లు అద్దెకు ఇస్తున్నప్పుడు జాగ్రత్తలు తప్పనిసరి

**కొమరోలు, జనవరి 11 ప్రభాతవార్త**
కొమరోలు మండల, పరిసర ప్రాంతాలలో కొత్తవారికి తమ ఇళ్ళను అద్దెకు ఇచ్చే ఇండ్ల యజమానులు పోలీసు వారు చెప్పిన విధంగా వివరాలు సేకరించాల్సిందేనని ఎస్సై నాగరాజు ఆదివారం తెలిపారు. కొత్తవారికి మీ ఇల్లు, దుకాణాలు అద్దెకు ఇచ్చే సమయంలో అద్దెకు తీసుకునే వారి పూర్తి వివరాలతో పాటు ఆధార్ కార్డు జిరాక్స్, ప్రస్తుత ఫోటోలు, యాక్టివ్‌గా ఉండే ఫోన్ నెంబర్లు సేకరించాలని ఎస్ఐ నాగరాజు వెల్లడించారు. అంతేకాకుండా అద్దెకు తీసుకునేవారు ఏ ప్రాంతం నుంచి వచ్చారో పూర్తి వివరాలు సేకరించుకుని తమ వద్ద ఉంచుకోవాలన్నారు. దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలు అరికట్టే అంశంలో ఎస్పి హర్షవర్ధన్ రాజు ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ నిబంధనలు వెల్లడిస్తున్నామని ఎస్ఐ అన్నారు.

## గుంటి గంగా భవానీ అమ్మవారికి ప్రత్యేక పూజలు



**తాళ్లూరు, జనవరి 11, ప్రభాతవార్త**
మండలంలోని తూర్పు గంగవరంపంచాయతీ పరిధిలోని సోమవరప్పాడు గ్రామంలో వెలిసిన జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్య క్షేత్రం గుంటి గంగా భవానీ అమ్మవారికి ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారిలు మెట్టెల బాలరాజు, పుచ్చకాయల విజయ లక్ష్మి అమ్మవారి మూలవిరాట్‌ను ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ అర్చకుడు ఎన్.కామేశ్వరశర్మ, అమ్మవారికి అభిషేకాలు, కుంకుమార్చన, గోత్రనామాలు పూజలు నిర్వహించారు. అమ్మవారికి నైవేద్యాలు,పొంగళ్ల సమర్పించారు. కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా పేరొందిన అమ్మవారిని దర్శించుకోవడానికి జిల్లాతో పాటు పలు జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. భక్తులు పొంగళ్లపెట్టి,జంతుబలులిచ్చి మొక్కులు చెల్లించారు. ఆలయ ప్రక్కన ఉన్న పుట్ట,నాగ శిలలకు భక్తులు పూజలు చేశారు. అమ్మవారి దర్శించుకున్న భక్తులకు ఆలయ అన్నదాన సత్రంలో అన్నదానం చేశారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా ఆలయ ఈవో నర్రా నారాయణ రెడ్డి, ఆర్‌ఏ లు కాటూరి ప్రసాదు, కోట శ్రీనివాసరావు, సిబ్బంది పర్యవేక్షించారు.

## అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు




**తాళ్లూరు, జనవరి 11,ప్రభాతవార్త**
సంక్రాంతి పండుగ నేపథ్యంలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ ఎస్.మల్లికార్జునరావు హెచ్చరించారు. మండల పరిధిలో ఎక్కడా అసాంఘిక కార్యకలాపాలు కోడి పందాలు,పేకాట నిర్వహించకూడదని సూచించారు. కోడిపందేలు నిర్వహించినా, వాటిని ప్రోత్సహించినా కేసులు నమోదు చేసి అవసరమైతే రౌడీషీట్లుఓపెన్ చేస్తామని హెచ్చరించారు. మండల పరిధిలో విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తామని,అనుమానిత ప్రాంతాలపై నిరంతరం నిఘా ఉంచుతామని తెలిపారు. గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు పందేలు నిర్వహిస్తే వెంటనే సమాచారం అందించాలని తెలిపారు. కోడిపందేలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే వారిపై పోలీసులకు ప్రజలు వివరాలు అందించాల ని, వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై చర్యలు



**పొన్నలూరు ,జనవరి 11,ప్రభాతవార్త**
కోడిపందాలు, జూదం వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై కఠిన చర్యలుంటాయని పొన్నలూరు ఎస్ఐ పి.సత్యనారాయణ అన్నారు. సంక్రాతి నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రత్యేక పోలీసు బృందాన్ని ఏర్పాటు చేసి చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై దృషి పెట్టామన్నారు. అందులో భాగంగా కె. అగ్రహారం గ్రామ సమీపంలో పేకాట శిబిరంపై దాడిచేసి పేకాట ఆడుతున్న అయిదుగురిని అరెస్టు చేసి 3450 రూపాయలు స్వాధీనం చేసుకున్నామన్నారు.సంక్రాతి పండుగను చట్టవ్యతిరేక కార్యక్రమాలు లేకుండా సంతోషంగా జరుపుకోవాలని మండల ప్రజలకు సూచించారు.

## వలస పాలకులపై తిరగబడ్డ రేనాటి బిడ్డ : ఒడ్డే ఓబన్న



**మార్కాపురం, జనవరి 11, ప్రభాతవార్త**
మార్కాపురం మండలం రాయవరం గ్రామంలో స్వాతంత్ర సమరయోధుడు, తొలి తరం విప్లవకారుడు ఒడ్డే ఓబన్న జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రాయవరం యూత్ మరియుగ్రామనాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఒడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి,కేక్‌కట్ చేసి నివాళులు అర్పించారు.



అనంతరం ఆయన చేసిన త్యాగాలు, పోరాటాలను గుర్తు చేసుకున్నారు. రేనాటి సీమ (నేటి కడప జిల్లా) నోస్సం గ్రామానికి చెందిన ఒడ్డే ఓబన్న, ఉయ్యాలవాడ నరసింహారెడ్డితో కలిసి ఆంగ్లేయులపై తిరుగుబాటు బావుటా ఎగురవేసి బ్రిటిష్ పాలకులను హడలెత్తించిన ధీరుడు అని వక్తలు పేర్కొన్నారు. దేశ స్వాతంత్రం కోసం ప్రాణత్యాగాలకు వెనుకాడని ఒడ్డే ఓబన్న యువతకు స్ఫూర్తి అని తెలిపారు. ఈ సందర్భంగా ఒడ్డే ఓబన్న జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో డి.వెంకటేశ్వర్లు, డి.పెద్ద మల్లయ్య, డి.చిన్న మల్లయ్య, ఎస్ వెంకటేశ్వర్లు,వి.శివ,బి.శ్రీనివాసులు, బి.వెంకటేశ్వర్లు,పి.దుర్గారావు,టి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. అలాగే యూత్ సభ్యులు, పెద్దలు, బీసీ సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## భారీగా సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ





**మార్కాపురం, జనవరి 11, ప్రభాతవార్త**
మార్కాపురం నియోజకవర్గంలో సీఎం సహాయనిధి ద్వారా పెద్ద ఎత్తున లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందింది. ఈరోజు మార్కాపురం పట్టణంలోనిశాసనసభ్యుల క్యాంప్ కార్యాలయం లో మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి సతీమణి వసంత లక్ష్మి, వారి తనయుడు కందుల విగ్నేష్ రెడ్డిలు 90మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు మరియు ఎల్ఓసీలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు తమకు అందిన సహాయానికి గాను ఎమ్మెల్యే కుటుంబానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కందుల విగ్నేష్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటివరకు మార్కాపురం నియోజకవర్గంలో దాదాపు 500 మందికి పైగా లబ్ధిదారులకు సుమారు రూ.5 కోట్లకు పైగా సీఎం సహాయనిధి చెక్కులు అందజేశామని తెలిపారు. ఈ మేరకు ఇంత పెద్ద ఎత్తున పేదలకు సహాయం అందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, యువ నాయకులు నారా లోకేష్ బాబుకి, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## గేదెల దొంగలు అరెస్టు.. కోర్టుకు హాజరు..

**రాచర్ల, జనవరి 11, ప్రభాతవార్త**
గేదెలు దొంగిలించిన వ్యక్తులను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు గిద్దలూరు సిఐ రామకోటయ్య విలేకరుల సమావేశంలో ఆదివారం తెలిపారు. ఆకవీడు గ్రామానికి చెందిన పి వెంకట సుబ్బారెడ్డి గేదెలను అదే గ్రామానికి చెందిన శేషయ్య బాల రంగయ్య అనే వ్యక్తులు మరో ఇద్దరు వ్యక్తులతో కలిసి దొంగతనం చేశారు. ఈ దొంగతనంపై వెంకటసుబ్బారెడ్డి ఫిర్యాదు చేయడంతో అతని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టామని తమ విచారణలో శేషయ్య బాల రంగయ్య నంద్యాలకు చెందిన మరో ఇద్దరు దొంగతనం చేసినట్లు రుజువు కావడంతో వారిని అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరిచినట్లు ఆయన తెలిపారు. కేసులు చేదించిన ఎస్పై కోటేశ్వరరావును సిబ్బందిని ఆయన అభినందించారు.

## కోడి పందాలు, జూదం, అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలి



**కొమరోలు, జనవరి 11 ప్రభాతవార్త**
కోడి పందాలు, జూదం, అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలని ఎస్పై జక్కుల నాగరాజు ప్రజలకు సూచించారు. కోడిపందాలు, జూదాలు వంటి అసాంఘిక కార్యకలాపాలను సహించేది లేదనీ, పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. సంక్రాంతి పండగలను కుటుంబ సభ్యులతో ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని తెలిపారు. మండలం లోని చుట్టూ ప్రక్క గ్రామాలు, శివార్లు తదితర ప్రాంతాల్లో కోడి పందాలు జూదాలు నిర్వహించడం నిషేధమని కొమరోలు సబ్ ఇన్స్పెక్టర్ జక్కుల నాగరాజు తెలిపారు. సంక్రాంతి పండుగ కుటుంబం సభ్యులతో అందంగా జరుపుకోవాలని, వాహనాలు నడిపేటప్పుడు ప్రతిఒక్కరూ విధిగా హెల్మెట్ దరించాలన్నారు. వాహనానికి సంబందించిన కాగితాలు దగ్గర లేదా చరవాణిలో ఉంచుకోవాలని సూచించారు. మండలం మొత్తం డ్రోన్ కెమెరా పర్యవేక్షణ ఉన్నదని, ఎవరైనా కోడి పందాలు, జూదం నిర్వహించినా వీడియోలు, ఫోటోలు రికార్డు అవుతాయి తప్పు చేసిన వారు తప్పించుకోలేరు కాబట్టి ఆడినా లేదా వాటిని ప్రోత్సహించినా చట్టపరమైన చర్యలతో పాటు రౌడీ షీట్ ఓపెన్ చేయడం జరుగుతుంది అని హెచ్చరించారు.

## క్రికెట్ టోర్నమెంట్‌ని ప్రారంభించిన ఇంద్రభూపాల్‌రెడ్డి



**వెలిగండ్ల, జనవరి 11, ప్రభాతవార్త**
సంక్రాంతి సందర్భంగా మండలంలోని పీఎన్‌వరం గ్రామంలో నిర్వహిస్తున్న కనిగిరి నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను ఆదివారం మండల పార్టీ అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్‌రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని ప్రాంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు శారీరక మానసిక ఆరోగ్యానికి దోహదం చేస్తాయని అన్నారు. నియోజకవర్గ స్థాయిలో టోర్నమెంట్ నిర్వహించడం ద్వారా యువతలో స్నేహభావంతో పాటు నాయకత్వ లక్షణాలు మెరుగవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కేసర్ రమణారెడ్డి, మాజీ తెలుగు యువత అధ్యక్షుడు కర్నాటి భాస్కర్‌రెడ్డి, మండల ఐటీడీపీ ఉపాధ్యక్షులు కీసరి రవికుమార్‌రెడ్డి, మండల రైతు ఉపాధ్యక్షులు కాటుకూరి మదర్, వెన్న రమణారెడ్డి, పీఎన్ వారం గ్రామ పార్టీ అధ్యక్షుడు గాజుల వెంకటేశ్వర్లు, పీఎన్‌వరం టీడీపీ గ్రామ పార్టీ పెద్దలు పాల్గొన్నారు.

7_7.qxd 1/11/2026 11:38 PM Page 1



# రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం



**త్రిపురాంతకం, జనవరి 11,ప్రభాతవార్త**

మండలంలోని వెల్లంపల్లి గ్రామంలో ఎస్ఐ శివబసవరాజ్ తన సిబ్బందితో కలిసి ఆదివారం నాడు వాహనదారులకు అవగాహనా సదస్సు ఏర్పాటు చేసి అక్కడ హాజరైన వాహనదారులకు కొన్ని సూచనలు, సలహాలు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై శివబసవరాజ్ మాట్లాడుతూ మైనర్లు ఎటువంటిపరిస్థితిలో వాహనం నడపరాదని, ఎందుకంటే పిల్లలకు సరైన అవగాహనా ఉండదు అందువల్ల ప్రమాదలకు గురయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. అలా వాహనం నడిపిన చట్టరీత్యా నేరం అందువల్ల బండి నడిపే పిల్లవానిమీద, మరియు వాహనం ఇచ్చిన వ్యక్తులమీద కేసు నమోదు చేసే అవకాశం ఉంటుదన్నారు. కనుక పిల్లలు వాహనాలకు దూరంగా ఉండాలని, అలాగే మద్యం సేవించి, లైసెన్స్ లేకుండా వాహనం నడపటం నేరమని ఇటువంటి పరిస్థితిలో ప్రమాదలు అధికంగా జరిగే అవకాశలు ఎక్కువగా ఉంటాయన్నారు. ఏదైనా జరగరానిది జరిగి ఆ వ్యక్తి చనిపోతే అతని మీద ఆధారపడి ఆ కుటంబం ఆర్థికంగా చిన్నభిన్నమై ఒక్కసారిగా రోడ్డు పాలు కావాల్సి వస్తుంది కావున తగు జాగ్రత్త కలిగి వాహనం నడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శివబసవరాజ్‌తో పాటు మరికొంతమంది సిబ్బంది పాల్గొన్నారు.

## కంభం మండల బిజెపి అధ్యక్షులుగా బాదం కిషోర్ ఎన్నిక



**కంభం, జనవరి 11, ప్రభాతవార్త**

భారతీయ జనతా పార్టీ కంభం మండల అధ్యక్షునిగా బాదం కిషోర్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు ఎస్ శ్రీనివాసులు నూతన పాలకవర్గం చేత ప్రమాణ స్వీకారం చేయించడమేగాక నియామక పత్రాలు అందజేశారు. ప్రధాన కార్యదర్శిగా గుండెపూడి వెంకటరమణ శర్మ, తరిటి సువర్ణ నాగమల్లేశ్వరి బాయ్, కోశాధికారిగా మురహరి, ఉపాధ్యక్షులుగా మునగాల వెంకట మురళి కృష్ణ, మునగాల బాలకృష్ణ,కొర్రపాటి రంగలక్ష్మీ, కార్యదర్శిగా వల్లంశెట్టి విజయభాస్కర్, బాదం లక్ష్మీదేవి, బండి భూపతి, నల్లబోతుల హరికిరణ్‌లు ఎన్నికైనట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జే వి నారాయణ, గిద్దలూరు పట్టణ అధ్యక్షుడు ఏ ఉదయ శంకర్, జిల్లా మాజీ ఉపాధ్యక్షులు రామాంజనేయులు జిల్లా మాజీ కోశాధికారి బాదం మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతినాయుడుకు ఎమ్మెల్యే పరామర్శ



**కందుకూరు జనవరి 11 ప్రభాతవార్త**

కందుకూరు నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మాజీ ఎమ్మెల్యే డా॥ దివి శివరామ్ సోదరుడు తిరుపతినాయుడు గత కొంతకాలంగా అనారోగ్యంతో ఉన్నారు, ఈ నేపద్యంలో ఆయన ప్రస్తుతం విజయవాడ లోని ఎన్ఆర్ఐ ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్నారు.దీంతోఆదివారం కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు వైద్యశాలకెళ్లి తిరుపతినాయుడును పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని గురించి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.

# ఈ నెల 15న కందుకూరులో సత్యహరిశ్చంద్ర

**కందుకూరు జనవరి 11 ప్రభాతవార్త**

సంక్రాంతి పండగ పర్వదినాన్ని పురస్కరించుకొని ఈ నెల 15న కందుకూరు పట్టణంలోని పోతురాజుమిట్ట ప్రాంగణంలో పౌరాణికాలైన సత్యహరిశ్చంద్ర, మరియు గయోపాఖ్యానం నాటకాలను ఉచితంగా ప్రదర్శించనున్నారు. పోతురాజు ననాట్యమండలి ఆధ్వర్యంలో జరిగే ఈ నాటకాలను చూచి తరించాలని సదరు కళాకారులు ప్రజలుకు సూచిస్తున్నారు.గయోపాఖ్యానం యుద్ధ సీను మరియు సత్యహరిచంద్ర పూర్తి నాటకమును ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు.1వ హరిశ్చంద్రునిగా పూరిమిట్ల హరినారాయణ, 2వ హరిశ్చంద్రునిగా గొట్టిముక్కల గోవర్ధనబాబు,3వ హరిశ్చంద్రునిగా మేడికొండ భాస్కర్‌రావులు,చంద్రమతిగా మధుర గాయని మనోరమలతో పాటు పలువురు కళాకారులు ఈసందర్భంగా తమ తమ నటనాకౌశల్యాన్ని ప్రదర్శించనున్నారు.కళాభిమానులు,కళాపోషకులు ఈ ఉచితనాటకాలను జయప్రదం చేయాల్సిందిగా వారు కోరారు.

# ఈ నెల 12న ఎంపీ,ఎమ్మెల్యే పర్యటన

**కందుకూరు జనవరి 11 ప్రభాతవార్త**

ఈ నెల 12వ తేదీన నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావులు కందుకూరు నియోజకవర్గంలో పర్యటించనున్నారు.పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్నారు.తొలుత ఉలవపాడు మండలంలోని మన్నేటికోటలో ఉదయం 10.30 గం॥కు,తదుపరి లింగసముద్రం మండలం అంగిరేకులపాడులో మధ్యాహ్నం 12 గంటలకు,మేదరమెట్లపాలెం పంచాయతీలోని జంగాలపల్లికు 12.45గ॥లకు నేతలు చేరుకుంటారు,ఆయా గ్రామాల్లో వీపీఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వాటర్ ప్లాంట్‌లను నేతలు ప్రారంభించనున్నారు.

## ఉప్పుగుండూరులో ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాల భవనం త్వరితగతిన నిర్మించాలి

**- అందరికి ఆమోదయోగ్యమైన పార్కు స్థలంలోనే నిర్మించాలి**

**- ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్‌కు వినతిపత్రాన్ని అందించిన కూటమి పార్టీ నేతలు**

**- సంక్రాంతి పండుగ అనంతరం అందరికి ఆమోదయోగ్యమైన స్థలంలోనే ఆసుపత్రి భవనం నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే బీఎన్**





**నాగులుప్పలపాడు, జనవరి 11, ప్రభాతవార్త**

ఉప్పుగుండూరులో ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాల భవనంను త్వరితగతిన నిర్మాణం చేపట్టాలని తెలుగుదేశం బీజేపీ, జనసేన పార్టీ కూటమి నేతలు కనగాల శ్రీనివాసరావు, శిష్టా రంగయ్య పంతులు, పెంట్యాల శ్రీనివాసరావులు ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్‌కు వినతిపత్రాన్ని అందించారు. ఆదివారం ఒంగోలులోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయనను కలిసి ఉప్పుగుండూరులో ప్రజలందరికి ఆమోదయోగ్యమైన వాటర్ ట్యాంక్ సమీపంలోని పార్కు స్థలంలో కమ్యూనిటీ వైద్యశాలను నిర్మిస్తే అందరికి అనువైన ప్రదేశమని ఎమ్మెల్యే బీఎన్ విజయ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లారు. ఊరికి దూరంగా నిర్మిస్తే అది నిరూపయోగమే అని ప్రజలందరికి అనువుగా ఉండే ఒక ఎకరా 15 సెంట్లు స్థలం పార్కు స్థలమని 2008వ సంవత్సరంలోనే ఆ స్థలాన్ని ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణంకు అప్పటి గ్రామ పంచాయతీ తీర్మానం కూడా ఇచ్చి ఉందని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో మాట్లాడదామని సంక్రాంతి పండుగ అనంతరం దీనిపై గ్రామ ప్రజలందరికి ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకుందామని గ్రామ నాయకులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు గుమ్మడి వెంకటేశ్వర్లు, సాదినేని ఆంజనేయులు, గోగినేని రమేష్, రవి, మాజీ ఎంపీటీసీ కోంద్రు ఆశీర్వాదం, నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి పిన్నక శ్రీకాంత్, తెలుగు నాడు కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి కొండా శ్రీనివాసరావు, మండల బీసీ సెల్ అధ్యఓఉలు కూతంబాకం సెల్వం, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు పొట్లూరి నాగమల్లేశ్వరరావు, బీజేపీ నాయకులు వాసు, బాపట్ల పార్లమెంటరీ పార్టీ నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రీనివాసరావు, సొసైటీ డైరక్టర్ మసిముక్క భాస్కరరావు, పార్టీ ప్రధాన కార్యదర్శి జంజనం వెంకట సుబ్బయ్య, రిటైర్డ్ హెల్త్ సూపర్‌వైజర్ కేఎల్ నాగేశ్వరరావు, టీడీపీ నాయకులు బెల్లం శ్రీనివాసరావు, మిండాల శ్రీనివాసరావు, కుంచాల నాగరాజు, బెల్లం హరిబాబు, పావులూరు లతీష్ శవనం, వసంతరావు, పంచాయతీ వార్డు మెంబర్లు జాలాది సురేంద్ర, కోటి, బెల్లం సుబ్బారావు, కొంజేటి జలంధర్, తెలగతోటి సుబ్బయ్య, అమరా సురేష్, రామ్మోహన్, కొప్పర్తి నాగయ్య, సూదులగుంట శామ్యూల్ జాన్, కత్తి పవన్, జూపూడి బాబురావు, కరణం చంద, గోగులమూడి సింగరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలను సహించేది లేదు

**- జూద క్రీడలు వద్దు.. సంప్రదాయ క్రీడలు ముద్దు**

**- మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు - ఎస్సై నారాయణ**



**లింగసముద్రం, జనవరి 11, ప్రభాతవార్త**

కోడి పందాలు, జూదాలు వంటి అసాంఘిక కార్యకలాపాలను సహించేది లేదని, అలా పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్సీ ఎం.నారాయణ హెచ్చరించారు. మండల ప్రజలందరికి ముందుగా సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు ఆయన తెలిపారు. సంక్రాంతి పండుగను సాంప్రదాయ పద్దతిలో కుటుంబ సభ్యుల ఆనందోత్సవాల మధ్య ఘనంగా నిర్వహించుకోవాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాల మీద నిరంతరం ప్రత్యేక టీమ్‌లతో నిఘా ఉంచడమైంది. ముందస్తు చర్యలో భాగంగా పాత నేరస్తులనే కొంత మందిని బైండోవర్ చేసి వారిపై నిఘా ఉంచడమైంది. అసాంఘిక కార్యకలాపాల గురించి ఎవరికైనా సమాచారం తెలిసినట్లయితే లింగసముద్రం పోలీసు వారికి డయల్ 100, 112ద్వారా తెలియపరచవచ్చుని, సమాచారం లేకుండానే పోలీసు దాడులు ఉంటాయని ఎస్సై ఎం.నారాయణ హెచ్చరించారు.

# ముగిసిన రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీలు



**మార్టూరు, జనవరి 11, ప్రభాతవార్త**

ఈనెల 9,10,11వ తేదీల్లో మార్టూరులోని వివేకానంద నెక్స్ జెన్ ఇంగ్లీష్ స్కూల్ నందు రాష్ట్ర స్థాయి అండర్- 19 బాల బాలికల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు రాష్ట్రం నుండి 13 జిల్లాలు పాల్గొనగా ప్రారంభ కార్యక్రమానికి జై సూర్య సోలార్ ఎనర్జీ లిమిటెడ్ చైర్మన్ మేనేజింగ్ డైరక్టర్ జరుగుల లక్ష్మి నారాయణ ఓంకార్ మినరల్స్ మేనేజింగ్ డైరక్టర్ పొత్తూరి శివరావు, మార్టూరు కృషి జీవన్ ఆర్గానిక్ మార్టూరు చైర్మన్ డైరక్టర్ పెంట్యాల శరత్‌బాబు రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ మాదాల సాంబశివరావు వీరి నలుగురు క్రీడలు ఆడటం వల్ల మానసిక ఉల్లాసానికి ఎంతో అవసరమని తెలియజేశారు. గెలుపు ఓటమిలు సహజమని ప్రతి ఒక్క క్రీడాకారులు క్రీడా స్పూర్తితో ఆడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చైర్మన్ ఆర్‌డి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి కేజే జోసెఫ్, రాష్ట్ర ఉప కార్యదర్శి ఎం.కిషోర్‌బాబు, రాష్ట్ర టోర్నమెంట్ ఆర్గనైజర్ ఎం.రత్న కుమార్, డైరక్టర్ పూల ప్రసాద్, బాపట్ల జిల్లా సెక్రటరీ పిల్లి సురేంద్ర, గెలుపొందిన క్రీడాకారులు బాలుర విభాగం బాపట్ల జిల్లా ప్రథమ స్థానం అనకాపల్లి ద్వితీయ స్థానం గుంటూరు జిల్లా తృతీయ స్థానం అలాగే బాలికల విభాగంలో బాపట్ల జిల్లా ప్రథమ స్థానం అనకాపల్లి జిల్లా ద్వితీయ స్థానం, సత్య సాయి జిల్లా తృతీయ స్థానాలు సంపాదించారు.

## జీసీఎస్ వల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి వేడుకలు



**మార్టూరు, జనవరి 11, ప్రబాతవార్త**

తెలంగాణ ప్రభుత్వ సాంస్కృతికశాఖ సౌజన్యంతో జీసీఎస్ వల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి వేడుకలు హైదరాబాద్ రవీంద్ర భారతిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్టూరు అమ్మ ఆశ్రమం సేవలను గుర్తించి ఆశ్రమం అధ్యక్షులు గుంటుపల్లి చందుకు ప్రైడ్ ఆఫ్ భారతరత్న అవార్డు మాజీ పార్లమెంట్ సభ్యులు సముద్రాల వేణుగోపాలాచారి తెలంగాణ ఫిలింనగర్ అధ్యక్షులు ప్రతాని రామకృష్ణ గౌడ్ దేవీ ఉపాసకులు దైవజ్ఞశర్మ వల్లూరి ఫౌండేషన్ అధ్యక్షులు శ్రీనివాసరాజు అందజేశారు. అమ్మ ఆశ్రమం సేవలను గుర్తించి భారతరత్న అవార్డు అందజేసిన వల్లూరి ఫౌండేషన్ వారికి ఆశ్రమ అధ్యక్షులు గుంటుపల్లి చందు ధన్యవాదాలు తెలియజేశారు.

### పొదిలి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు





**పొదిలి, జనవరి 11, ప్రభాతవార్త**

పొదిలి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం సంక్రాంతి సంబరాలను సంస్థ కార్యాలయ ఆవరణలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మానవతా సేవా సంస్థ పొదిలి అధ్యక్షులు శ్రావణి వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు హాజరై వేడుకలను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా మహిళల కోసం ముగ్గుల పోటీలు, వివిధ వినోదాత్మక ఆటల పోటీలు నిర్వహించి,విజేతలైన వారికి బహుమతులు అందజేశారు. మార్కాపురం నుంచి వచ్చిన కోలాట బృందంతో ప్రత్యేకంగా సంక్రాంతి సంబరాల కోలాట కార్యక్రమం ప్రేక్షకులను అలరింపజేసింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి మహిళకు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ తరుపున చిరు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు శ్రావణి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం సంక్రాంతి వేడుకలు, పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సంవత్సరం పెద్ద ఎత్తున మహిళలు పాల్గొనడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మానవతా స్వచ్ఛంద సంస్థ జిల్లా అధ్యక్షులు కే.యలమందరెడ్డి, జిల్లా కార్యదర్శి సోమిశెట్టి శ్రీనివాసరావు, పొదిలి మానవతా కన్వీనర్ కల్లం వెంకట సుబ్బారెడ్డి, కార్యదర్శి బండి అశోక్, చైర్మన్ కాటూరి వెంకట నారాయణబాబు, ట్రెజరర్ సోమిశెట్టి చిరంజీవి, గునుపూడి చెంచు సుబ్బారావు, మధు, అప్పల సత్యం, రొటియస్థానీ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

**- పెద్దారికట్ల జడ్పీ ఉన్నత పాఠశాల 2000-2001 బ్యాచ్ విద్యార్థులు**



**పొదిలి, జనవరి 11, ప్రభాతవార్త**

కొనకనమిట్ల మండలం పెద్దారికట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2000-2001 సంవత్సరం బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఉన్నత పాఠశాల ఆవరణలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఆనందోత్సవాల మధ్య జరిగింది. ఒకరినొకరు కలుసుకొని చిన్న నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని సంతోషం పొందారు. అప్పట్లో ఆడిన ఆటలు, అల్లరి చేయడం వంటి పనులు గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా అప్పటి గురువులను ఆప్యాయంగా పలకరించి సన్మానించారు. 25 సంవత్సఆల తర్వాత కలుసుకోవడం ఆనందంగా ఉందని, దీని వల్ల ఒకరి బాగోగులు ఒకరు తెలుసుకునే వీలు కలిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పద్మావతి,వరలక్ష్మి,కొనకనమిట్ల ఎంఈఓ-2 బరిగే నరసింహారావు, రమాదేవి, రహిమాన్, హనుమారెడ్డి, కృష్ణారావు పాల్గొన్నారు. దమ్మాలపాటి నరేష్ కుమార్, భరత్ సత్యనారాయణ నిర్వహణలో ఈ కార్యక్రమం జరిగింది. విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్‌ని ప్రారంభించిన టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి

**హనుమంతునిపాడు, జనవరి 11, ప్రభాతవార్త**

మండలంలోని సీతారాంపురం గ్రామంలో కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సారథ్యంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి అధ్యక్షతన ఎస్‌పీఎల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌ను ఆ గ్రామ పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో సానికొమ్ము తిరుపతిరెడ్డి క్రికెట్ టోర్నమెంట్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు చీకటి వెంకటసుబ్బయ్య, మండలనాయకులు సుమిత్రా తిరుపతిరెడ్డి, కూటగుండ్ల గ్రామ పార్టీ అధ్యక్షుడు దేవిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మండల రైతు అధ్యక్షులు వెంకట సుబ్బారెడ్డి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జిలాని, నియోజకవర్గ మైనార్టీ నెంబర్ షేక్ మస్తాన్, బూత్ ఇన్‌చార్జి పటాన్ నాయబ్ రసూల్, యూత్ అధ్యక్షుడు రవితేజ తదితరులు పాల్గొన్నారు.



## సంక్రాంతి పండుగకు కోడిపందాలు, జూదాలకు దూరంగా ఉండండి

**- నిర్వహించిన లేదా పాల్గొన్న చట్టపరమైన చర్యలు తప్పవు**

**- ఎస్సై వెంకట రమణయ్య హెచ్చరిక**



**పెద్దదోర్నాల, జనవరి 11, ప్రభాతవార్త**

సంక్రాంతి పండుగ సందర్భంగా కోడి పందాలకు జూదాలకు పాల్పడకుండా ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహారించాలని దోర్నాల ఎస్సై ఎస్.వెంకట రమణ హెచ్చరించారు. పండుగ పేరుతో అక్రమ కోడి పందాలు, జూదాలు నిర్వహించడం చట్ట విరుద్ధమని, వాటిని నిర్వహించిన వారితో పాటు పాల్గొన్న వారిపై కూడా చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇటువంటి అసాంఘిక కార్యకలాపాల వలన ఆర్థిక నష్టాలు, కుటుంబ కలహాలు, శాంతి భద్రతలకు భంగం కలగడం వంటి సమస్యలు తలెత్తుతాయని తెలిపారు. జూదాలు అనేవి కుటుంబాలకు హానికరం, అశ్లీల నృత్యాలు, అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండండి, పండుగ ఆనందాన్ని నేరంతో నాశనం చేసుకోవద్దు, ప్రజలు పండుగను సాంప్రదాయ బద్దంగా,ఆనందంగా జరుపుకోవాలని,చట్ట విరుద్ధమైన కార్యకలాపాలకు దూరంగా ఉండి పోలీసు శాఖకు సహకరించాలని ఎస్సై వెంకట రమణయ్య సూచించారు.మీ చుట్టు పక్కల ఇటువంటి అసాంఘిక చర్యలు జరుగుతూ ఉంటే వాటిని నివేదించడానికి పోలీసుస్టేషన్ లేదా 100 లేదా 9121102266కు డయల్ చేయాలని ఆయన సూచించారు.

# విద్యార్థులకు ఉచితంగా దుస్తులు పంపిణీ



**పొదిలి, జనవరి 11, ప్రభాతవార్త**

పొదిలి పట్టణంలోని ఇస్లాం పేట తెలుగు పాఠశాలలో పేద విద్యార్థుల సౌకర్యార్థం సంక్రాంతి పండుగ సందర్భంగా కొందరు మిత్రులు కలిసి పిల్లలకు బట్టలు పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల వెంకటేశ్వర్లు సూచన మేరకు పట్టణంలో మిత్రులుగా ఉన్న నాసర్,మహమ్మద్, మాలింషా,రాచమల్ల కృష్ణారెడ్డి స్నేహితులు పాఠశాలలోని 20 మంది పేదల విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.బాల వెంకటేశ్వర్లు సమక్షంలో సంక్రాంతి పండుగ సందర్భంగా నూతన దుస్తులు పంపిణీ చేశారు.

# అర్హులందరికి పాస్ పుస్తకాలు పంపిణీ

**లింగసముద్రం, జనవరి 11, ప్రభాతవార్త**

అర్హులందరికి పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నామని తహసీల్దార్ ఎం.అనుమయమ్మ తెలిపారు. లింగసముద్రం మండలం కార్యాలయం ఆవరణంలో రీ సర్వే జరిగిన లింగసముద్రం రెవెన్యూ గ్రామ పరిధిలో వెబ్ లాండ్, అడంగల్ నందు తప్పులు పేరు కరెక్షన్, ఆధార్, ఫోన్ నెంబర్, విస్తీర్ణం, జాయింట్ ఎల్‌పీఎంలు చేర్పులు మార్పులు కొరకు గ్రామ సభ నిర్వహించారు. ఈ గ్రామసభ తహసీల్దార్ ఎం.అనుమయమ్మ అధ్యక్షతన జరిగింది. తప్పులు ఉన్న యెడల సరి చేయుట కొరకు అర్జీలు ఇవ్వాలని తెలిపారు. ఈ గ్రామ సభలో 19 అర్జీలు వచ్చాయని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎం.అనుమయమ్మ, మండల సర్వేయర్ ఎం.రమేష్, ఆర్ఐ ఎం.రమణయ్య, వీఆర్వో ఎం.మౌనిక, సర్వేయర్ వెంకటేష్, కంప్యూటర్ ఆపరేటర్ కృష్ణ, నాయకులు మండల పార్టీ అధ్యక్షులు గురునాథం, మండల కార్యదర్శి అడపా రంగయ్య, నాయకులు మద్దెల రామారావు, గ్రామ పెద్దలు, ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

# ఆరుగురు జూదరులు అరెస్టు

**- రూ.20,400 నగదు స్వాధీనం**



**హనుమంతునిపాడు, జనవరి 11, ప్రభాతవార్త**

మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామ పొలాల్లో జరుగుతున్న జూద శిబిరంపై తమ సిబ్బందితో కలిసి దాడిచేసి ఆరుగురిని అదుపులోకి తీసుకున్నట్లు హనుమంతునిపాడు ఎస్సై కే.మాధవరావు తెలిపారు. వారి వద్ద నుండి రూ.20,400 నగదు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఎక్కడైనా జూదాలు జరుగుతుంటే తమకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.

# సనాతన ధర్మ పరిరక్షణకు నడుం బిగించాలి

**- హిందూ సమ్మేళనంలో స్వామీజీ సత్యాత్మానంద పిలుపు**





**సింగరాయకొండ,జనవరి 11, ప్రభాతవార్త**

హిందూ బంధువులలో సనాతన ధర్మంపై జాగృతి పెరగాల్సిన అవసరం ఉందని చిన్మయ మిషన్ స్వామీజీ సత్యాత్మానంద అన్నారు. ఆదివారం సింగరాయకొండ పట్టణంలో హిందూ సమ్మేళన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముందుగా శ్రీరామ్‌నగర్‌లోని రాములు వారి ఆలయం వద్దకు పెద్ద సంఖ్యలో హిందువులు చేరుకొని అక్కడ హనుమాన్ ఆశీస్సులు తీసుకొని భారీగా బైక్ ర్యాలీతో రైల్వే రోడ్‌లోని సభావేదిక వద్ద ముగిసింది. అనంతరం జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా స్వామీజీ సత్యాత్మానంద మాట్లాడుతూ హిందూ బంధువులందరూ ఐక్యతతో హిందూ ధర్మ పరిరక్షణకు నడుం బిగించాలని పిలుపునిచ్చారు. హిందుత్వాన్ని కాపాడే వ్యక్తికే ఓటు వేయాలని, అలాంటి నాయకులే హిందుత్వాన్ని సజీవంగా ఉంచగలరని తెలిపారు. ప్రపంచంలో హైందవ ధర్మం బలంగా ఉన్న దేశం భారతదేశమేనని పేర్కొన్నారు. మన దేశ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు తెలియజేయాల్సిన బాధ్యత ఉందన్నారు.సమరసత ఫౌండేషన్ బాలవికాస కేంద్రం జిల్లా కన్వీనర్ అర్రిబోయిన రాంబాబు మాట్లాడుతూ, తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో సమరసత ఫౌండేషన్ ఆంధ్రప్రదేశ్‌లోని మారుమూల గ్రామాల్లో దేవాలయాల నిర్మాణంతో పాటు, బాలవికాస కేంద్రాల ద్వారా విద్యార్థులకు సనాతన ధర్మంపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆర్ఎస్ఎస్ ప్రాంత అధికారి పుట్టా శేషు మాట్లాడుతూ హిందువులు ఐక్యంగా ఉన్నప్పుడే సమాజంలో ఏదైనా సాధించగలమని అన్నారు.ఈ కార్యక్రమంలో సింగరాయకొండ ఖండ కార్యనిర్వాహకులు అనుమల దినేష్,కనకదుర్గమ్మ జ్ఞాన శక్తిపీఠం మాతాజీ శోభనమ్మతో పాటు పెద్ద సంఖ్యలో హిందూ బంధువులు పాల్గొన్నారు.

## రోటరీ ఆధ్వర్యంలో ముగ్గులు పోటీలు



**అద్దంకి, జనవరి 11, ప్రభాతవార్త**

రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి వారి ఆధ్వర్యంలో అద్దంకి మార్కెటింగ్ యార్డ్ లో జరిగిన సంక్రాంతి ముత్యాల ముగ్గులు పోటీలు ఘనంగా నిర్వహించారు.ప్రథమ బహుమతి కొల్లి సుజాత, ద్వితీయ బహుమతి పాశం ప్రసన్న, తృతీయ బహుమతి కె. శేషు కుమారి, చతుర్ధ బహుమతి పుల్లం శెట్టి నాగ స్వప్నలు గెలుచుకున్నారు. పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఒక గిఫ్ట్ అందజేశారు. ఈ పోటీ కార్యక్రమంలో 60 మంది మహిళలు పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా రోటరీ అసిస్టెంట్ గవర్నర్ రావి అంకమ్మ చౌదరి , జువారి సిమెంట్ అధినేత డీలర్ రొటేరియన్ బివి కృష్ణారెడ్డి , విన్ఎస్ అధినేత ఊటుకూరి రామకోటేశ్వరరావు, చదలవాడ గృహలక్ష్మి, పువ్వాడ రామకోటేశ్వరరావు, కాకర్ల వెంకటేశ్వర్లు, మల్లాది శ్రీనివాసరావు, చప్పిడి వీరయ్య, పసుపులేటి ఆంజనేయులు,సంధిరెడ్డి శ్రీనివాసరావు, కొల్ల భువనేశ్వరి, ఉబ్బా దేవపాలన, వై.రమేష్,జి మహాలక్ష్మిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ పూర్ణచంద్రరావు మాట్లాడుతూ కనుమరుగవుతున్న మన సంస్కృతి సాంప్రదాయాలని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని వాటిని భావితరాలకు అందించటమే మన పండుగల ముఖ్య ఉద్దేశంవాటిని ప్రతి ఒక్కరు పాటించాలని అనుసరించాలని చెప్పడం జరిగింది. భోగిమంటలతో,చెరుకు గడలతో,హరిదాసులతో గంగిరెద్దుల వారితో,పొంగలి కుండలతో మన సంస్కృతి సంప్రదాయాలు ఉట్టి పడేట్టుగా సంక్రాంతి ముగ్గుల పోటీలు జరిగాయి.న్యాయ నిర్ణేతలుగా కొల్లా భువనేశ్వరి , చదలవాడ గృహలక్ష్మి, గ్రంధి నాగరాజకుమారి , అళహరి సుధారాణిలు వ్యవహరించారు.

# రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుడు మృతి



**రాచర్ల, జనవరి 11, ప్రభాతవార్త**

రోడ్డు ప్రమాదంలో గిద్దలూరు పట్టణానికి చెందిన పరిశపోగు అభిషేక్ అనే ఉపాధ్యాయుడు మృతి చెందాడు. అభిషేక్, కారు డ్రైవర్ ఇరువురు కారులో కంభం వెళ్తూ ప్రమాదవశాత్తు ముందుగా వెళ్తున్న లారీని ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో ఇద్దరు గాయపడగా స్థానికులు 108 ద్వారా గిద్దలూరు వైద్యశాలకు తరలించారు. అక్కడ వైద్యశాలలో చికిత్స పొందుతూ అభిషేక్ మృతి చెందాడు. డ్రైవర్ నరేంద్ర గాయాలతో చికిత్సలు పొందుతున్నాడు. రాచర్ల ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

8_8.qxd 1/11/2026 11:39 PM Page 1



### చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య

## చొరువతో సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ



**చీరాల, జనవరి 11, ప్రభాతవార్త**

ఇప్పటి వరకు 723 మందికి 7.03 కోట్ల సీఎం సహాయనిధి చీరాల నియోజకవర్గం నందు ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు సహకారంతో అందించడం జరిగింది.

**బాధితులకు అండగా సీఎం సహాయనిధి :**

చీరాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 46 మంది లబ్దిదారులకు వైద్య ఖర్చుల సహాయార్థం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సంక్షేమనిధి సీఎం రిలీఫ్ ఫండ్ నుండి వచ్చిన రూ.42,37,866 సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ వైద్యశాలలో కూడా కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తుందని మెరుగైన వైద్యం నిమిత్తం వివిధ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందిన బాధితులకు వారు చెల్లించిన నగదు రసీదులను ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకుంటే విచారించిన అనంతరం క్షతగాత్రులకు ముఖ్యమంత్రి సహాయనిధిని కూటమి ప్రభుత్వం అందిస్తుంది అన్నారు. ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని పరిరక్షించడంతో పాటు మెరుగైన సమాజాన్ని అందించాలనే ఆలోచన విధానంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పని చేస్తున్నారని ఆయన సేవలు రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడతాయన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ కార్పొరేట్ స్థాయిలో వైద్యం పొందలేని బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి, చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్యకి బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మించాల సాంబశివరావు, ఏఎంసీ వైస్ చైర్మన్ ఎంఆర్ఎఫ్ రమేష్, చీరాల మండల అధ్యక్షులు గంజి పురుషోత్తం, చీరాల పట్టణ అధ్యక్షులు సురేష్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చంద్రమౌళి, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి యువతకు వడ్డె ఓబన్న జీవితం స్ఫూర్తిదాయకం

### - ఎమ్మెల్యే కొండయ్య



**వేటపాలెం, జనవరి 11, ప్రభాతవార్త**

నేటి యువతరానికి వడ్డె ఓబన్న జీవితం స్ఫూర్తిదాయకమని, స్వాతంత్ర సమరయోధుడు ధీశాలి ఓబన్న ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే కొండయ్య అన్నారు. ఆదివారం వేటపాలెం మండలం బండ్ల బాపయ్య పాఠశాల సమీపంలో వడ్డెర సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ మల్లెల అంజమ్మ ఆధ్వర్యంలో అలాగే పేరాల హరి ప్రసాద్ నగర్‌లో టీడీపీ నాయకులు వల్లెపు వేణు నిర్వహించిన వడ్డె ఓబన్న జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే కొండయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల నాయకులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఓబన్న చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ తెల్ల దొరలపై తిరుగులేని పోరాటం చేసి తెలుగువారి గొప్పతనాన్ని చాటిన మహనీయుడు వడ్డె ఓబన్న అని కొనియాడారు. అందుకే ఆయనను తెలుగు రాష్ట్రం తొలి తరం స్వాతంత్ర సమరయోధుడిగా గుర్తించి జయంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, ఏఎంసీ చైర్మన్ కౌతవరపు జనార్ధన్‌రావు, పట్టణ అధ్యక్షులు దోగుపర్తి వెంకట సురేష్, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# పేకాట జూదరులు అరెస్టు



**పుల్లలచెరువు, జనవరి 11, ప్రభాతవార్త**

మార్కాపురం జిల్లా ఇన్‌చార్జి ఎస్పీ హర్షవర్ధన్ రాజు సూచనల మేరకు మార్కాపురం జిల్లా పుల్లలచెరువు మండలంలోని ఇసుక త్రిపురవరం గ్రామ శివారులో పేకాట నిర్వహిస్తున్న వారిపై పుల్లలచెరువు పోలీసు స్టేషన్ ఎస్సై ఎల్.సంపత్ కుమార్, వారి సిబ్బంది ఆకస్మిక దాడులు నిర్వహించి జూదం ఆడుతున్న ముగ్గురు జూదగాళ్ళను పట్టుకుని వారి వద్ద నుండి రూ.50,200 నగదు, 3 మోటారు సైకిళ్ళు, 3 సెల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు సంబంధించి మీకు ఏదైనా సమాచారం ఉంటే డయల్ 112 కు కాల్ చేసి తెలియజేయగలరని తెలిపారు.

## లింగసముద్రంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**లింగసముద్రం, జనవరి 11, ప్రభాతవార్త**

లింగసముద్రం మండలంలోని బలిజపాలెం గ్రామంలో జయశేఖర్ మెమోరియల్ ఆధ్వర్యంలో మెగా క్రికెట్ టోర్నమెంట్‌ను కేఆర్ జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు యు.మాధవ రావు ఆదివారం ప్రారంభించారు. కాసేపు క్రీడాకారులతో కలిసిక్రికెట్ ఆడి, వారితో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల యువకులు క్రీడలు ప్రోత్సహించే విధంగా ఇటువంటి పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇటువంటి పోటీలలో నిర్వహించిన నిర్వాహకులు హజరత్, సిద్దయ్యలను అభినందించారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.15,116లు, రెండవ బహుమతి రూ.10,116, మూడవ బహుమతి రూ.5,116 ఇవ్వనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీలను నిర్వహించే వారు కేఆర్ జడ్పీ హైస్కూల్ లింగసముద్రం(1992-1997)6 వ తరగతి నుండి 10వ తరగతి వరకు బ్యాచ్ వారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రజాదర్బార్



**వెలిగండ్ల, జనవరి 11, ప్రభాతవార్త**

కనిగిరి బీఎస్ఎన్ఎల్ ఆఫీసు ఎదురుగా ఉన్న అమరావతి గ్రౌండ్స్ నందు ప్రజా దర్బార్ కార్యక్రమం సోమవారం ఉదయం 10గంటలకు జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి రెడ్డిగారి గంగాధర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా దర్బార్ కార్యక్రమం కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో అమరావతి గ్రౌండ్స్ నందు జరుగుతుందని ఈ అవకాశాన్ని వెలిగండ్ల మండల ప్రజలు వినియోగించుకోవాలని ఏవైనా సమస్యలు ఉంటే ప్రజా దర్బార్‌లో కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించుకోవాలని మండల ప్రజలకు తెలిపారు.

## వివాహ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే



**వెలిగండ్ల, జనవరి 11, ప్రభాతవార్త**

మండలంలోని కొటాలపల్లి గ్రామంలో ఆదివారం జరిగిన గూడూరి వారి వివాహ కార్యక్రమానికి టీడీపీ ఒంగోలు పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు స్థానిక శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీశైలం ఘాట్ రోడ్డులో నిలిచిపోయిన ఇసుక లోడు లారీ

### - భారీగా ట్రాఫిక్ స్తంభన



**పెద్దదోర్నాల, జనవరి 11, ప్రభాతవార్త**

పెద్దదోర్నాల మండల పరిధి శ్రీశైలం ఘాట్ రోడ్డు చింతల తుమ్మలబయలు మార్గమధ్యంలో ఇసుక లోడ్డుతో వెళ్తున్న లారీ డీజిల్‌పై పగిలి నిలిచిపోయింది. దీంతో రోడ్డుకు ఇరువైపులా వాహనాలు నిలిచిపోగా భారీగా ట్రాఫిక్ సంబంధించింది. ఈ ఘటన కారణంగా అటు శ్రీశైలం వైపు ఇటు దోర్నాల వైపు వచ్చే వాహనాల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకుని వాహనాలను తొలగించి పునరుద్ధరించారు. ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం లభించడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.



## ఘనంగా ఎస్ఎస్‌సి పూర్వపు బ్యాచ్ 12వ ఆత్మీయ సమ్మేళనం



**అద్దంకి, జనవరి 11, ప్రభాతవార్త**

అద్దంకిలోని శ్రీ ప్రకాశం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1989-90 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సేవాస్ఫూర్తి కమిటీ మిత్రులు ఆదివారం గీతా మందిరంలో తమ 36 వసంతాల 12వ వార్షిక ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో చెన్నై, హైదరాబాద్, ఢిల్లీ, పూనే, ఖమ్మం, గుంటూరు, విజయవాడ, త్రిపురాంతకం, ఒంగోలు తదితర ప్రాంతాల నుండి ఆ బ్యాచ్ లో చదివిన పూర్వ విద్యార్థులు 50 సంవత్సరాలు వయసు దాటిన మిత్రులు సాంస్కృతిక కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్యాచ్ అధ్యక్ష, కార్యదర్శులు దామా.వెంకటేశ్వర్లు, జ్యోతి.రమేష్ బాబు మాట్లాడుతూ తమ బ్యాచ్ మిత్రులు 2015లో మొట్టమొదటి ఆత్మీయ సమ్మేళనం గెట్ టుగెదర్ ఏర్పాటు చేసుకున్నామని, ఆ సంవత్సరం సేవాస్ఫూర్తి కమిటీగా ఏర్పడి ఆ కమిటీని రిజిస్టర్ చేసి తమ తోటి మిత్రులకు, కుటుంబసభ్యులకు, అలాగే వృద్ధాశ్రమాలు, అనాధాశ్రమాలు, తాము చదువుకున్న పాఠశాలకు, ఇంకా విద్య, ఆరోగ్యం విషయాలలో ఇతర వ్యక్తులు అనేక మందికి సహాయ సహకారాలు అందిస్తూ అప్పటినుండి గత 12 సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ఇప్పటికి 46 లక్షల రూపాయల వరకు సహాయ సహకారాలు అందించామని వెల్లడించారు. భవిష్యత్తులో కూడా ఇలానే తమ వంతు సహాయ సహకారాలు అందరికీ అందిస్తామని ఈ సమ్మేళనంలో మిత్రులందరము కలిసి తీర్మానించుకున్నామని వారు తెలిపారు ఈ సమ్మేళనంలో 120 మంది మిత్రులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో ధనుర్మాస పూజలు





**కనిగిరి, జనవరి 11, ప్రభాతవార్త**

కనిగిరి పట్టణంలోని రామాలయం వీధిలో గల శ్రీ సీతారాముల వారి దేవస్థానంలో 27వ రోజు ధనుర్మాసం పురస్కరించుకుని ఆలయ ప్రధాన అర్చకులు కనుమల్ల శివరామకృష్ణమూర్తి, అజయ్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి, గోదాదేవి అమ్మవారికి తిరుప్పావై ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళా భక్తులు తెల్లవారుజామునే దేవస్థానం వద్ద తిరుప్పావై ప్రవచనాలు, విష్ణు సహస్రనామ పూజలు, లలిత సహస్రనామం పారాయణం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. అనంతరం గోదాదేవి అమ్మవారికి 108 రకాల ప్రసాదాలు నైవేద్యం సమర్పించి తమ తమ భక్తిని చాటుకున్నారు. విచ్చేసిన భక్తులందరికి ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు చెన్నా వెంకట సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ధనుర్మాస పూజలు ప్రత్యేకంగా నిర్వహించి గోదాదేవి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ వాగిచర్ల వెంకటేశ్వర్లు కోశాధికారి ఉప్పాల నరసింహారావు, కార్యవర్గ సభ్యులు వెచ్చా కోటేశ్వరావు, పేరూరి వెంకటేశ్వర్లు, ప్రసాదరావు, గోనుగుంట్ల మధుసూదన్ మధుసూదన్‌రావు కారంశెట్టి సత్యనారాయణ మునగా ప్రసాదు చెక్క రంగ స్వామి అచ్యుత కృష్ణ పైడిమర్రి కృష్ణారావు అద్దంకి సుబ్రహ్మణ్యం కొలిపాకుల దుర్గా శ్రీనివాసరావు గొంట్ల మల్లిఖార్జునరావు అంగులూరి అనిల్ కుమార్ కంచర్ల శ్రీనివాసులు చప్పరపు సత్యనారాయణ పాల్వది జగదీష్ పైడిమర్రి మణికంఠ మహిళా భక్త బృందం పాల్గొన్నారు.

## ఎడ్ల బలప్రదర్శన పోటీల్లో దద్దాల నారాయణ సందడి



**కనిగిరి, జనవరి 11, ప్రభాతవార్త**

సంక్రాంతి సంబరాల సందర్భంగా యర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించి జాతీయ స్థాయి ఎడ్ల బలప్రదర్శన పోటీలకు కనిగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ హాజరై పాల్గొన్నారు. స్థానిక శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, రాష్ట్ర యూత్ విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి, మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే కేపీ కొండారెడ్డి తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవం, సంస్కృతి ప్రతిబింబించేలా ఎడ్ల బలప్రదర్శన పోటీలు జాతీయ సంప్రదాయాన్ని నిలబెడుతున్నాయని అభినందించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా శ్రద్ధతో ఏర్పాట్లు చేసిన నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు. 2029 ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా మళ్లీ చేయాలనే లక్ష్యంతో పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. తరువాత శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్, దద్దాల నారాయణ యాదవ్‌కు దుశ్శాలువా కప్పి, పూలదండతో ఘనంగా సన్మానం చేశారు. కనిగిరి నియోజకవర్గం నుండి పలువురు నాయకులు మడతల కస్తూరిరెడ్డి, గాండ్లపర్తి ఆదినారాయణెడ్డి, ఆవుల భాస్కర్‌రెడ్డి, పోలక సిద్దారెడ్డి, భువనగిరి వెంకటయ్య, నక్క రామకృష్ణ, రాచూటి సుస్మిత, వడ్డే రవి తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు పంపిణీ



**సంతనూతలపాడు, జనవరి 11, ప్రభాతవార్త**

సంతనూతలపాడులోని చెన్నకేశవస్వామి ఆలయంలో ఆదివారం సాయంత్రం వాసవి క్లబ్, వాసవి మహిళా క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులను పంపిణీ చేశారు. ఈ ముగ్గుల పోటీల్లో విజేతలు అయిన వంగపాటి శివకుమారి, శిఘాకొల్లి విజయలక్ష్మి, వి.జీవనజ్యోతి, ఐ.శ్రీలక్ష్మిలు ప్రథమ, ద్వితీయ, తృతీయ, చతుర్థ బహుమతులను గెలుచుకున్నారు. ఒంగోలు లక్కీ షాపింగ్ మాల్ వారు విజేతలకు బహుమతులను అందించారు. ఈ సందర్భంగా లక్కీ షాపింగ్ మాల్ వారందించిన చీరలను విజేతలకు చెన్నకేశవస్వామి ఆలయ చైర్మన్ దుంపా సుబ్బారెడ్డి, మాజీ జడ్పీటీసీ బాపట్ల పార్లమెంట్ టీడీపీ అధికార ప్రతినిధి తన్నీరు శ్రీనివాసరావు, వాసవి క్లబ్ అధ్యక్షులు వేమూరి ఆంజనేయులు, వాసవి మహిళా క్లబ్ అధ్యక్షురాలు వేమూరి నాగమణి, వాసవి క్లబ్ జిల్లా కోఆర్డినేటర్ వేమూరి నాగేంద్ర ప్రసాద్‌రావులు పంపిణీ చేశారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న 50 మంది మహిళలకు కన్సలేషన్ బహుమతులను లక్కీ షాపింగ్ మాల్ వారి ఆధ్వర్యంలో ఈ సందర్భంగా పంపిణీ చేశారు. ఈ ముగ్గుల పోటీలకు న్యాయ నిర్ణేతలుగా స్థానిక మాగుంట సుబ్బరామిరెడ్డి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎంవీ రమణారెడ్డి, రిటైర్డ్ హెచ్‌ఎం పీపీ శ్రీనివాసులు వ్యవహరించారు. ఈ సందర్భంగా టెంపుల్ చైర్మన్ దుంపా సుబ్బారెడ్డి, మాజీ జడ్పీటీసీ తన్నీరు శ్రీనివాసరావు, ఎమ్మెస్సార్ కళాశాల ప్రిన్సిపాల్ ఎంవీ రమణారెడ్డి, రిటైర్డ్ హెచ్‌ఎం పీపీ శ్రీనివాస్‌లను వాసవి క్లబ్ జిల్లా కోఆర్డినేటర్‌లు వేమూరి నాగేంద్ర ప్రసాద్‌రావు, జీఎల్ ప్రసాదరావులు సత్కరించారు. ఈ కార్యక్రమానికి చేయూతనందించిన ఒంగోలు లక్కీ షాపింగ్ మాల్ యాజమాన్యానికి వాసవి క్లబ్ జిల్లా కోఆర్డినేటర్ వేమూరి నాగేంద్ర ప్రసాద్‌రావు, వాసవి క్లబ్ కోశాధికారి పామిడి సుధాకర్ తదితరులు తమ ప్రసంగాల్లో ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మొదట చెన్నకేశవ స్వామి ఆలయంలో అర్చకులు పి.చక్రాచార్యులు, హనుమత్ ప్రసాద్ చార్యులు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ జిల్లా కోఆర్డినేటర్ చలువాది చంద్రావతి, వాసవి క్లబ్ గౌరవ అధ్యక్షులు వేమూరి వెంకట శేషారావు, అధ్యక్షులు వేమూరి ఆంజనేయులు, సెక్రటరీ శిఘాకొల్లి రాజేష్, కోశాధికారి పామిడి సుధాకర్, వాసవి మహిళా క్లబ్ గౌరవ అధ్యక్షురాలు జి.సులోచన, అధ్యక్షులు వేమూరి నాగమణి, సెక్రటరీ శిఘాకొల్లి జయశ్రీ, కోశాధికారి జి.శ్రీలక్ష్మి, మాజీ అధ్యక్షులు వి.మల్లిఖార్జునరావు, వాసవి క్లబ్ ప్రతినిధి వేమూరి ప్రసన్న, రాకేష్, ఆలయ డైరెక్టర్లు మనుబోతు బ్రహ్మయ్య, మద్దిరాల శ్రీనివాసరావు, స్థానిక నాయకులు మద్దిరాల వెంకట సుబ్బారావు, పలువురు మహిళలు పాల్గొన్నారు.

## బాల్ బ్యాడ్మింటన్ బాపట్ల జట్టుకు ప్రథమ బహుమతి



**అద్దంకి, జనవరి 11, ప్రభాతవార్త**

అద్దంకి బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలు స్థానిక ఎన్ఎస్పి కాలనీలో నిర్వహించారు. రెండు రోజులపాటు నిర్వహించిన ఈ పోటీలకు ఇన్విటేషన్ టీంలు 8 జట్లు హాజరు కాగా బాపట్లకు చెందిన క్రీడాకారులు మొదటి బహుమతి గెలుచుకొని షీల్డ్, మూడు వేల రూపాయలు నగదు అందుకున్నారు. ద్వితీయ బహుమతిగా 2000 రూపాయలు, షీల్డ్‌ను పలుకూరుకు చెందిన క్రీడాకారులు గెలుచుకున్నారు. అద్దంకి చెందిన క్రీడాకారులు తృతీయ బహుమతి గెలుచుకున్నారు. ఈ బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమానికి ఎన్ఎస్పి ఈఈ సతీష్ కుమార్ హాజరై క్రీడాకారులను అభినందించారు. రాబోయే కాలంలో అద్దంకిలో రాష్ట్ర స్థాయి బాల్‌బ్యాడ్మింటన్ క్రీడలను నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమానికి బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ నిర్వాహకులు కిరణ్ కుమార్, నరసింహారావు రాజు, బాబు, అనిల్ కుమార్, రామకృష్ణ, వేణు తదితరులు పాల్గొన్నారు.

## హరికృష్ణ రెడ్డి ఆచూకికై ప్రభుత్వం చర్యలు ప్రారంభించాలి

### - వైసీపీ ఇంచార్జి అశోక్‌కుమార్



**సంతమాగులూరు, జనవరి 11,ప్రభాతవార్త**

అమెరికాలో అదృశ్యమైన మండల కేంద్రమైన సంతమాగులూరు కు చెందిన కారసాని హరికృష్ణరెడ్డి కోసం ఆచూకీ కనుగొనడంలో రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం తక్షణమే అన్ని చర్యలు చేపట్టాలని అద్దంకి వైఎస్ఆర్సిపి ఇన్చార్జి డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ అన్నారు . హరికృష్ణరెడ్డి అమెరికాలో అదృశ్యం అయి 13 రోజులు గడుస్తున్న ఆచూకి లభ్యం కాకపోవడం బాధాకరమని అశోక్ కుమార్ అన్నారు. హరికృష్ణరెడ్డి క్షేమంగా తిరిగి తన కుటుంబ సభ్యుల వద్దకు చేరాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఈ కఠిన సమయంలో మనోధైర్యంతో ఉండాలని అశోక్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

## కానిస్టేబుల్ ఆరుద్రని సన్మానించిన మంత్రి గొట్టిపాటి



**అద్దంకి, జనవరి 11,ప్రభాతవార్త**

ట్రాఫిక్ కానిస్టేబుల్ ఆరుద్ర శ్రీనివాసరావును మంత్రి గొట్టిపాటి రవికుమార్ సన్మానించి విధి నిర్వహణలో శ్రీనివాసరావు దక్షతను ఆయన అభినందించారు. శ్రీనివాసరావు నిబద్ధత ఎంతో మంది ట్రాఫిక్ పోలీసులకు ఆదర్శమని ప్రశంసించి మీరే రియల్ హీరో అని అన్నారు. శ్రీనివాసరావు సేవలకు సెల్యూట్ అంటూ ఇటీవల మంత్రి గొట్టిపాటి ట్వీట్ చేసిన విషయం పాఠకులకు విధితమే.

## నూతన వస్త్ర బహుకరణ వేడుకలలో మంత్రి



**అద్దంకి, జనవరి 11,ప్రభాతవార్త**

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్ కూకట్ల కన్వెన్షన్ లో కాకనిపాలెం వాస్తవ్యులు వైకుంఠ చెన్నయ్య, మనుమడు నూతన వస్త్రబహుకరణ వేడుకలలో పాల్గొన్ని చిరంజీవిని ఆశీర్వదించారు.

## తేజకు మంత్రి గొట్టిపాటి పరామర్శ



**అద్దంకి , జనవరి 11,ప్రభాతవార్త**

ఎన్టీఆర్ నగర్ గుజ్జర్లపూడి హనుమంత్ కుమారుడు తేజా ఇటీవలే రోడ్డు ప్రమాదంలో గాయపడగా ఆదివారం వారి నివాసానికి వెళ్లి తేజాను రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్ పరామర్శించారు.

## అచ్చయ్య కుటుంబ సభ్యులకు మంత్రి పరామర్శ



**అద్దంకి, జనవరి 11, ప్రభాతవార్త**

పట్టణంలోని ఎన్టీఆర్ నగర్ లో రిటైర్డ్ లైన్ ఇన్స్పెక్టర్ కన్నెగంటి పెద్దఅచ్చయ్య మనుమరాలు ఇటీవల అనారోగ్య సమస్యతో మరణించగా అదివారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్ పరామర్శించారు.

## నాదెండ్లకు మంత్రి పరామర్శ



**అద్దంకి , జనవరి 11,ప్రభాతవార్త**

పట్టణంలోని స్టేట్ బ్యాంక్ కాలనీలో సీనియర్ అడ్వకేట్ నాదెండ్ల దశరథ రామయ్య, ఇటీవలే మోకాళ్ళ ఆపరేషన్ చేయించుకోగా అదివారం వారి నివాసానికి వెళ్లి దశరథ రామయ్యను రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పరామర్శించి, ఆరోగ్య విషయమై అడిగి తెలుసుకున్నారు.

## జాగర్లమూడికి గొట్టిపాటి పరామర్శ



**అద్దంకి, జనవరి 11,ప్రభాతవార్త**

పట్టణంలోని మధురానగర్ లో జాగర్లమూడి హనుమయ్య భార్య శ్రీలక్ష్మి అనారోగ్యంతో మరణించగా వారి నివాసానికి వెళ్లి శ్రీలక్ష్మి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ హనుమయ్యను పరామర్శించారు.

## బాషా కుటుంబ సభ్యులకు మంత్రి పరామర్శ



**కొరిసపాడు, జనవరి 11, ప్రభాతవార్త**

మేదరమెట్లలో ఖాదర్ భాషా (కంపౌండర్ భాషా) ఇటీవలే అనారోగ్యంతో పరమపదించగా అదివారం వారి నివాసానికి వెళ్లి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## జూదం,కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు - సీఐ వెంకట్రావు



**సంతమాగులూరు, జనవరి 11, ప్రభాతవార్త**

ప్రతి ఒక్కరూ సంక్రాంతి పండుగను శాంతియుతంగా, సుఖసంతోషాలతో జరుపుకోవాలని సంతమాగులూరు సి.ఐ వెంకటరావు సర్కిల్ పరిధిలోని ప్రజలను కోరారు. సంతమాగులూరు పోలీస్ సర్కిల్ పరిధిలోని సంతమాగులూరు బల్లికురవ రెండు మండలాల పరిధిలో కోడి పందాలు, జూదం, నిర్వహించినట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సంతమాగులూరు సీఐ కె. వెంకట్రావు, ఎస్ఐ ఎం. పట్టాభిరామయ్య హెచ్చరించారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై కేసులు నమోదు చేసి కోర్టుకు హాజరు పరుస్తామని వారు స్పష్టం చేశారు. కోడి పందాలు, జూదం వంటి కార్యకలాపాలు ఆర్థిక నష్టాలతో పాటు కుటుంబాల్లో కలహాలు, విషాదాలకు దారి తీస్తాయన్నారు. పండుగ పేరుతో జరిగే ఇలాంటి దుష్ప్రవర్తనలకు తావు లేకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సంప్రదాయ పద్ధతుల్లో పండుగను ఆనందంగా జరుపుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు దర్శి డీఎస్పీ పర్యవేక్షణలో ప్రత్యేక మెగా బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. కోడి పందాలు జరిగే అవకాశమున్న గ్రామాలు, పొలాలు , కాలువల పరిసరాలు, రహదారులపై ప్రత్యేక పోలీసు బృందాలతో నిఘా కొనసాగుతుందని తెలిపారు. అనుమానాస్పద కదలికలు గుర్తించినట్లయితే వెంటనే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎక్కడైనా కోడి పందాలు లేదా జూదం ఆటలు జరుగుతున్నట్లు సమాచారం అందితే వెంటనే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం అందిన వెంటనే దాడులు నిర్వహించి సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పండుగ సమయంలో దొంగతనాలు, చోరీలకు ఆస్కారం లేకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విలువైన నగదు, బంగారు ఆభరణాలు ఇంట్లో ఉంచకుండా బ్యాంకుల్లో భద్రపరచుకోవాలని, ఇళ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు . ప్రయాణ వివరాలు నమ్మకమైన వ్యక్తులకు మాత్రమే తెలియజేయాలని, సోషల్ మీడియాలో గ్రామం విడిచి వెళ్లే సమాచారం పోస్టు చేయవద్దని హెచ్చరించారు. సంక్రాతి పర్వదినం ఆనందంగా జరుపుకొని వారి స్థానాలకు తిరిగి వెళ్లే సమయాలలో జాగ్రత్త లు వహించి ప్రయాణం చేయాలని సంతమాగులూరు సీఐ వెంకట్రావు, ఎస్ఐ ఎం. పట్టాభిరామయ్య అన్నారు.

## మెగా వైద్య శిబిరంలో 101 మందికి చికిత్సలు



**సంతనూతలపాడు, జనవరి 11, ప్రభాతవార్త**

సంతనూతలపాడు కేంద్రంలో ఆదివారం నాడు సేవా సంకల్ప్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో జరిగిన మెగా వైద్యశిబిరంలో 101 మందికి చికిత్సలు అందించారు. విజయవాడ స్వర సూపర్ స్పెషాలిటీ గుండె హాస్పిటల్, ఒంగోలు గీత డయాబెటిక్ అండ్ ఎండోక్రైన్ హాస్పిటల్, ఒంగోలు హెచ్‌సీజీ ఎంఎస్ఆర్ క్యాన్సర్ హాస్పిటల్ వారి పర్యవేక్షణలో సేవాసంకల్ప చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఈ మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ మెగా వైద్య శిబిరంలో వైద్యులు వాసు బాబు, గీత సుకుమార్ రోగులకు చికిత్సలు అందించారు. బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులకు నెలకు సరిపడి మందులను సేవా సంకల్ప్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేశారు. ప్రతి నెల రెండో ఆదివారం సేవా ట్రస్టు ఆధ్వర్యంలో ఈ మెగా వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నారు. ట్రస్టు చైర్మన్ పాతూరు సంపత్ పర్యవేక్షణలో దేశ విదేశాల నుండి దాతల సహకారంతో ట్రస్టు ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సేవా సంకల్ప చారిటబుల్ ట్రస్టు చైర్మన్ శనగల వెంకట రమణ, వైస్ చైర్మన్ పావులూరి నారాయణస్వామి చౌదరి, ట్రస్టి పాదర్తి శ్రీనివాసరావు, సెక్రటరీ చివుకుల రాంగోపాల్, వైస్ చైర్మన్ కంకణంపాటి వెంకటేశ్వర్లు, ట్రస్టు సభ్యులు కొప్పోలు శ్రీనివాసరావు, ఎస్.మల్లారెడ్డి, ఆర్.జార్జి, ఎస్.అరుణ తదితరులు పాల్గొన్నారు.

